ప్రజా కలం Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275



ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



బుధవారం | 14-01- 2026 | సంపుటి: 16, సంచిక: 281, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada


## తుమ్మిడిహెట్టి డీపీఆర్‌ను సిద్ధం చేయండి

- ప్రాధాన్య ప్రాజెక్టులకు భూమిని సేకరించండి
- ఆ తర్వాతే సవరణ అంచనాలు పంపండి
- కాళేశ్వరంలో కీలక పనులు పూర్తి చేయండి
- నీటిపారుదల శాఖపై సమీక్షలో అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 13 (ప్రజాకలం ప్రతినిధి) :** జలవివాదాలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి నెలకొన్న వివాదాలపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎప్పటికప్పుడు ఆధారాలతో సహా వివరించాలని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే జలవివాదాలపై చురుగ్గా స్పందిస్తున్న విషయాన్ని తెలియజేయాలని సూచించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ డీపీఆర్‌ను సిద్ధం చేసే ప్రక్రియను వేగిరం చేయాలన్నారు. దీంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ కోసం కన్సల్టెంట్ల ఎంపికను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పునరుద్ధరణ డిజైన్లకు ఏయే సంస్థలు ముందుకొచ్చాయని, వాటి అర్హతలు ఏంటని ఆరా తీశారు. మంగళవారం తన నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, సీఎం కార్యదర్శి మాణిక్కరాజ్ కన్నన్, ఈఎన్‌సీ (జనరల్) మహ్మద్ అంజద్ హుస్సేన్, మాజీ ఈఎన్‌సీ సుధాకర్‌రెడ్డితో పాటు పలువురు సీఈలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ప్రతిష్ఠాత్మక ఐఐటీలతో సంయుక్త భాగస్వామ్యం చేసుకునే సంస్థలకే పనులు అప్పగించనున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ డీపీఆర్‌ను మూడునెలల్లోగా సిద్ధం చేసే బాధ్యతను కన్సల్టెన్సీ తీసుకుందని, ఆ సంస్థ డీపీఆర్ సిద్ధం చేయడానికి అవసరమైన సాంకేతిక వివరాలు సేకరిస్తోందని చెప్పారు.

తరువాయి 2వ పేజీలో...

## కవితకు నో ఎంట్రీ

**కాంగ్రెస్‌లోకి కవిత ఎంట్రీపై పీసీసీ చీఫ్ క్లారిటీ**

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదు



**హైదరాబాద్, జనవరి 13 (ప్రజాకలం ప్రతినిధి) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు.

తరువాయి 2వ పేజీలో...



## కుక్క కరిస్తే.. రాష్ట్రాలదే బాధ్యత

- వీధి కుక్కలకు తిండి పెట్టాలంటే ఇళ్లకు తీసుకుపొండి
- అవి బయట జనాన్ని కరవడమెందుకు?
- శునకప్రియులకు సర్వోన్నత న్యాయస్థానం సూచన

న్యూఢిల్లీ, జనవరి 13 : వీధి కుక్కలకు తిండి పెడుతున్నామనేవారు.. వాటిని తమ ఇళ్లకు తీసుకెళ్లి ఆ పని చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. కుక్కల మీద ప్రేమలో కాస్తంతైనా మనషులపై ముఖ్యంగా అనాథ పిల్లల మీద ఎందుకు చూపించడం లేదని కుక్కల తరపున వాదిస్తున్న న్యాయవాదులను ప్రశ్నించింది. ఇక నుంచి ప్రతికుక్క కాటుకు, ప్రతి ప్రాణనష్టానికి రాష్ట్రప్రభుత్వాలే బాధ్యత వహించి భారీ పరిహారం చెల్లించేలా ఆదేశాలు ఇస్తామని స్పష్టం చేసింది. అలాగే, కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా బాధ్యత వహించేలా ఆదేశాలు ఇస్తామని తెలిపింది. వీధికుక్కల తరపున చాలమంది న్యాయవాదులు వాదిస్తున్నారని, కానీ మనషుల తరపున వాదించేవారు ఎవరూ లేరని ఆవేదన వ్యక్తం చేసింది. కుక్కకాటు వల్ల పిల్లలు, వృద్ధులు చనిపోతుంటే ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించింది. గేటెడ్ కమ్యూనిటీల్లో 95% మందికి ఇష్టం లేకపోయినా, కేవలం 5% మంది కుక్కల ప్రేమికుల కోసం అందరూ భయపడుతూ బతకాలా? అని కోర్టు నిలదీసింది. వీధికుక్కలను ప్రత్యేక షెల్టర్లకు తరలించాలంటూ నిరుడు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. "తొమ్మిదేళ్ల ఓ చిన్నారిపై కుక్క దాడి చేస్తే.. దానికి బాధ్యులెవరు? వీధికుక్కలకు తిండి పెడుతున్న సంస్థా? ఈ సమస్యను మేం కళ్లు మూసుకుని పట్టించుకోకుండా ఉండాలని మీరు కోరుకుంటున్నారా?"

తరువాయి 2వ పేజీలో...



## 'వీబీ-జీ రామ్‌జీ' ఎందుకు వద్దు

- గ్రామాలకు ఆస్తులను సృష్టించే పథకం
- రైతులకు ఉపశమనం.. కూలీలకు 125 రోజుల పని
- కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

కరీంనగర్, జనవరి 13 : 'కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీ-జీ రామ్‌జీ పథకం అద్భుతం... గ్రామానికి స్థిర ఆస్తులను సృష్టించడంతోపాటు ప్రతి ఒక్కరికి కచ్చితంగా 125 రోజుల పని దొరుకుతుంది... వ్యవసాయ సీజనలో కూలీలు దొరకక ఇబ్బంది పడుతున్న రైతులకు ఈ పథకం ఉపశమనం కల్పించబోతుంది...


తరువాయి 2వ పేజీలో...

## అట్టుడుకుతున్న ఇరాన్

**నిరసనకారులపై కాల్పులకు ఖమేనీ ఆదేశాలు?**

**2 వేల మందికిపైగా మరణించారన్న అధికారులు**

**12వేల మందికిపైగా చనిపోయారన్న 'ఇరాన్ ఇంటర్నేషనల్'**



న్యూఢిల్లీ, జనవరి 13: ఇరాన్‌లో ఊచకోత కొనసాగుతోంది. ఆందోళనలను అణచివేసేందుకు ఖమేనీ ప్రభుత్వం చేపట్టిన చర్యలు దారుణ మారణహెూమానికి దారితీశాయి. ఇప్పటికే వేలాది మంది నిరసనకారులు, భద్రతా బలగాల సిబ్బంది మృతిచెందారు. ఘర్షణల్లో 2 వేల మందికిపైగా మరణించారని ఇరాన్ అధికార వర్గాలు వెల్లడించాయి. దీని వెనుక సాయుధ, ఉగ్రవాద గ్రూపులు ఉన్నాయని ఆరోపించాయి. మరోవైపు ఇరాన్‌లో జరుగుతున్న ఆందోళనల్లో భారీ స్థాయిలో హింస చోటుచేసుకున్నట్లు ఇరాన్ అధికారిక టీవీ అధికారికంగా అంగీకరించింది.

తరువాయి 2వ పేజీలో...

## 70.82 లక్షల టన్నుల ధాన్యం కొన్నాం

**వానకాలం పంట కొనుగోళ్లలో రికార్డు - సన్న ధాన్యం 38.37 లక్షల టన్నులు**

**32.45 లక్షల టన్నుల దొడ్డు ధాన్యం - మంత్రి ఉత్తమ్ వెల్లడి**




**హైదరాబాద్, జనవరి 13 (ప్రజాకలం ప్రతినిధి) :** ధాన్యం కొనుగోలులో తెలంగాణ రాష్ట్రం రికార్డు సృష్టించిందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. 2025 ఖరీఫ్ (వానకాలం) సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల టన్నులను కొనుగోలు చేసిందని వారు చెప్పారు. గతంలో కొనుగోలు చెసిన 70.2 లక్షల టన్నుల రికార్డ్‌ను ఈ ఖరీఫ్ సీజన్ అధిగమిం చిందని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

## టీఆర్పీకి కత్తెర గుర్తు

**కేటాయించిన కేంద్ర ఎన్నికల సంఘం**

**అవినీతిని కత్తిరించడమే లక్ష్యం - పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



**హైదరాబాద్, జనవరి 13 (ప్రజాకలం ప్రతినిధి) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) కి కేంద్ర ఎన్నికల కమిషన్ కత్తెర గుర్తును కేటాయించింది. అధికారిక ఉత్తర్వులు వెలువడటంతో పార్టీ వ్యవస్థాపకుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరు పుకున్నారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ఇది సామాన్యుడి ఆయుధమని బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికారం దిశగా ఈ గుర్తుతోనే యుద్ధం చేస్తాం అని ప్రకటించారు. అవినీతిని కత్తిరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీలకు రాజకీయాల్లో న్యాయమైన వాటా కల్పించి ఆత్మగౌరవం, అధికారం,- వాటా అనే ఈ మూడు సూత్రాలే పునాదిగా పార్టీ కార్యకలాపాలు సాగుతాయని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారంకోసం, పారదర్శకమైన పాలన కోసం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత, బీసీ సంఘాల నుంచి పార్టీకి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. 'కత్తెర' గుర్తును గ్రామగ్రామానికి తీసుకెళ్లి, రాబోయే ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతామని కార్యవర్గ సభ్యులు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ గడ్డపై సామాన్యుడి గొంతుకగా మారిన తమ పార్టీకి, ఈ గుర్తు కేటాయింపు ఒక చారిత్రక మలుపు అని పార్టీ ప్రతినిధులు పేర్కొన్నారు.

## కలం కౌంటర్




## సుప్రీంకోర్టులో కేసు ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారు?

**చలాన్ల పేరుతో ఖాతాల నుంచి డబ్బులు గుంజొద్దు**

**జిల్లాల పునర్విభజనపై అఖిలపక్ష సమావేశం పెట్టాలి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**



**హైదరాబాద్, జనవరి 13 (ప్రజాకలం ప్రతినిధి) :** నది జలాల సమస్యకు అసలు కారణం కాంగ్రెస్ అని, దానిపై రాద్ధాంతం చేస్తున్నది బీఆర్ఎస్ అని, ఈ రెండు పార్టీలకు నీళ్ల సమస్య పరిష్కారం ఇష్టంలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు అన్నారు. సుప్రీంకోర్టులో ఎందుకు కేసు వేశారు, ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. చలాన్ల పేరుతో వాహనదారుల ఖాతాలో నుంచి డబ్బులు గుంజడం సరైంది కాదని, వారికి ట్రాఫిక్ రూల్స్‌పైన అవగాహన కల్పించాలని సూచించారు. ఫ్యూచర్ సిటీకి రేవంత్‌రెడ్డి తన మామ జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలని చూస్తున్నారని, ఇష్టమొచ్చినట్లు జిల్లాలు, పేర్లు పెట్టుకోవద్దని సూచించారు. జిల్లాల పునర్విభజనపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, ప్రజల అభిప్రాయా లు తీసుకోవాలని తెలిపారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో రాంచందర్‌రావు చిట్ చాట్ చేశారు. రిటైర్డ్ జడ్జిని పెట్టి జిల్లాల పునర్విభజన చేయాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. తెలంగాణ వాదం బలహీన పడినప్పుడల్లా బీఆర్ఎస్ నీళ్ల నినాదం ఎత్తుకుంటుందని అభిప్రాయ పడ్డారు. రెండు రాష్ట్రాలు నీటి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవచ్చని, గతంలో కావేరి నీటి పంపకంలో తమిళ నాడు, కర్ణాటక మధ్య నెలకొన్న సమస్యను నాటి ప్రధాని వాజ్‌పేయి పరిష్కరించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు నీటి సమస్య పరిష్కారం కావడం ఏమాత్రం ఇష్టం లేదని విమర్శించారు.

తరువాయి 2వ పేజీలో...

# తుమ్మిడిహెట్టి డీపీఆర్‌ను సిద్ధం చేయండి

మొదటి పేజీ తరువాయి...

డీపీఆర్ తయారీ యుద్ధప్రాతిపదికన పూర్తి కావాలని సీఎం రేవంత్ ఆదేశించారు. తక్కువ వ్యయంతో ఎక్కువ ఆయకట్టుకు నీరందించే ప్రాజెక్టులను ప్రాధాన్య జాబితాలో పెట్టినందున వాటికి అవసరమైన భూమిని సేకరించాలని సూచించారు. భూసేకరణ కోసం అవార్డు కాగానే చెల్లింపులు చేపట్టాలన్నారు. భూసేకరణ తక్షణ ప్రాధాన్యంగా ఉండాలని స్పష్టం చేశారు. వెంటనే చెల్లింపులు చేయాలని చెప్పారు. భూసేకరణ బిల్లులను సమర్పించాలన్నారు. ప్రాజెక్టుల్లో భూసేకరణ పూర్తయ్యాకే సవరణ నిర్మాణ అంచనాల ఫైలును ప్రభుత్వానికి పంపించాలని సీఎం తెలిపారు. భూసేకరణ చేయకుండా సవరణ అంచనాల కోసం ఫైళ్లు పెడితే సహించేది లేదన్నారు.

**కీలక ప్యాకేజీల పనులకు ప్రాధాన్యమివ్వాలి..**

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు కల్వకుర్తి, సీతారామ, నెట్టెంపాడు, రాజీవ్‌బీమా, మక్తల్– నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకాలతో పాటు ఇందిరమ్మ వరద కాలువ వంటి ప్రాజెక్టుల్లో భూసేకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు నిర్దేశించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ డిజైన్ల ప్రక్రియ కొలిక్కి వస్తే.. వాటికి మరమ్మతులు చేయాల్సి ఉంటుందని, ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టులోని వివిధ కాంపొనెంట్లలో కీలకమైన ప్యాకేజీల పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర వివరాలతో ఫైలును సమర్పించాలని అధికారులకు రేవంత్ సూచించారు. భూసేకరణతో పాటు పునరావాసం, పునర్నిర్మాణం కోసం రూ.200 కోట్లు తక్షణమే అవసరమవుతాయని అధికారులు గుర్తు చేయగా.. వెంటనే బిల్లులు సమర్పించాలని సీఎం చెప్పారు.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాజెక్టులపై దృష్టి**

తుమ్మిడిహెట్టి బ్యారేజీ డీపీఆర్ పూర్తయ్యాక, ఆ ప్రాజెక్టుకు తగిన అనుమతులు తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు పైగా సాగునీటిని అందించే అవకాశం ఉందన్నారు. చనకా కొరాటా బ్యారేజీ కింద డిస్ట్రిబ్యూటరీలకు ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన కింద అనుమతులు తెచ్చుకొని, డిస్ట్రిబ్యూటరీల పనులు పూర్తయ్యేలా చూడాలని నిర్దేశించారు. ఈ నెల 16న చనాకా కొరాటా వద్ద పంప్‌హౌసతోపాటు సదర్‌మఠ్ బ్యారేజీ ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు.

**ప్రజలకు సీఎం రేవంత్ సంక్రాంతి శుభాకాంక్షలు**

తెలుగు ప్రజలందరికి సీఎం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాలను అందించే భోగీ, కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ప్రజా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలన్నీ ప్రతి కుటుంబానికి చేరాలనేది తమ సంకల్పమన్నారు. వ్యవసాయంతోపాటు పరిశ్రమలు, ఉత్పత్తులు, సేవల రంగంలో తెలంగాణ తిరుగులేని పురోగతి సాధిస్తుందనే నమ్మకం తనకుందని సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ సాకారానికి తమ సర్కారు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలన్నారు. పతంగులు ఎగురవేస్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# 70.82 లక్షల టన్నుల ధాన్యం కొన్నం

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డ రకమని, 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని వివరించారు. తెలంగాణా రాష్ట్రంలో సాధించిన దిగుబడికి గాను రాష్ట్ర వ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించమాన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం మొత్తానికి రూ.16,912 కోట్లు పైచిలుకని, ఇందులో ఇప్పటికి రూ.16,602 కోట్లు చెల్లించినట్లు ఆయన వెల్లడించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చారిత్రక మైలురాయిగా మంత్రి ఉత్తమ్ అభివర్ణించారు. ఈ రికార్డుల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలు సమన్వయం చేయడంతో పాటు తెలంగాణ రైతాంగం భాగస్వామ్యం ఉందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగంపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనుకూల విధానాలకు అద్దం పడుతుందని ఉత్తమ్ పేర్కొన్నారు.

**సవాల్‌గా ధాన్యం కొనుగోళ్లు**

రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి రావడంతో కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వం సవాల్‌గా స్వీకరించి 8,448 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి ఉత్తమ్ చెప్పారు. సన్నాలకు రూ. 500 బోనస్‌ను ఇప్పటి వరకు రూ.1,425 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పర్వదినం జరుపుకుంటున్న రైతా ంగానికి, ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు.

## సుప్రీంకోర్టులో కేసు ఎందుకు

# విత్‌డ్రా చేసుకున్నారు?

మొదటి పేజీ తరువాయి...

శాశ్వత పరిష్కారం చూడకుండా కోర్టుకు వెళ్లి సాగదీస్తున్నారని, ఈ సమస్యకు బీజేపీయే పరిష్కారం చూపిస్తుందన్నారు. నీటి సమస్య విషయంలో తాము తెలంగాణ పక్షాన ఉంటామన్నారు.

**నాకు వ్యతిరేకంగా ఎవరూ సమావేశం పెట్టుకోలేదు..**

నాకు వ్యతిరేకంగా ఎవరు సమావేశం పెట్టుకోలేదని, బీజేపీ ఎంపీలు విడిగా సమావేశం కావడంలో తప్పు లేదని, పార్టీ బలోపే తం మీదనే ఎంపీ లు చర్చించారని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలంతా మద్దతుగా ఉన్నారని, ఎవరైనా పార్టీ లైన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తే నేరుగా పీఎంకే ఫిర్యాదు చేస్తానని తెలిపారు. హిజాబ్ ధరించిన మహిళను పార్టీ ప్రెసిడెంట్ చేయాలని, ఆ తర్వాత ప్రధా ని అభ్యర్థి గురించి మాట్లాడాలని ఓవైసీని ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసదుద్దీన్ ఒక్క మహిళకైనా ఎమ్మె ల్యే టికెట్ ఇచ్చారా? ఆ పార్టీలో ఎంత మంది మహిళా నాయకులున్నారు అని ప్రశ్నించారు. తాము ఏనాడు హిందువుల పేరుతో ఓట్లు అడుగలేదని, తమకు అందరి ఓట్లు కావాలని చెప్పారు. కానీ, కాంగ్రెస్ బాహాటంగా ముస్లింల పేరుతో ఓట్లు అడుగుతుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ముస్లిం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే ముస్లింలు అని సీఎం స్వయంగా చె ప్పారని గుర్తు చేశారు. వారు బీజేపీని హిం దువుల పార్టీ అనుకుంటే గర్వపడుతామని అన్నారు.

**మున్సిపల్ ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉండదు..**

మున్సిపల్ ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉండదని, సింగిల్‌గానే పోటీ చేస్తామని రాంచందర్‌రావు చెప్పారు. 'జనసేన వారెవరు మా దగ్గరికి రాలేదు. మాతో చర్చలు జరపలేదన్నారు. జనసేన కూడా రాజకీయ పార్టీ.. వారు పోటీ చేస్తామని ప్రకటించడంలో తప్పేమీ లేదన్నారు. ఎవరైనా మద్దతు ఇస్తే తీసుకుంటామని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అభ్యర్థి దొరకలేదని, ఇంకా ఆ పార్టీ ఎక్కడుందని ఆయన విమర్శించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పది వేల స్థానాలకు పోటీ చేస్తే రెండు వేలు గెలిచిందని, తాము ఐదు వేల స్థానాల్లో పోటీచేస్తే వెయ్యి గెలిచామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజార్టీ స్థానాలు సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే వారికే టికెట్లు ఇస్తామని, వలసవాదులకు ఇవ్వబోమని స్పష్టం చేశారు.

**ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలి..**

ట్రాఫిక్ నిబంధనలపై యువతకు కౌన్సెలింగ్‌తో రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించా లని రాంచందర్‌రావు చెప్పారు. కానీ ఖాతాల్లోంచి డబ్బులు లాగేయడమేంటి? అని ప్రశ్నించారు. ఇంకా నయం సైకిళ్లకు టాక్స్ పెట్లేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు కాబట్టి ఆర్థిక మూలాలు సమకూర్చుకోవడం కోసం ఇలా చలాన్లు వేస్తున్నారా? అని ప్రశ్నించారు. మద్యం సేవించి వాహనం నడపడం తప్పే అని, పోలీసులు డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి వీడియోలు తీయడం కూడా తప్పే అని చెప్పారు. పోలీసులు వీడియోలు తీయడంతో అవమానంతో సూసైడ్‌లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

# కుక్క కరిస్తే.. రాష్ట్రాలదే బాధ్యత

మొదటి పేజీ తరువాయి...

అని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. అలాగే.. వీధికుక్కలను సంరక్షించే, వాటికి తిండిపెట్టే మహిళలు వేధింపులకు గురవుతున్నారన్న ఫిర్యాదును పరిశీలించేందుకు కోర్టు తిరస్కరించింది. పోలీసు స్టేషన్లలో కేసు పెట్టొచ్చని సూచించింది.

**మనుషుల గురించి వాదించట్లేదు..**

ఢిల్లీలో దాదాపు 200 వీధికుక్కలకు ఆహారం పెడుతూ.. 'డాగ్ అమ్మ'గా పేరొందిన 80 ఏళ్ల ప్రతిమాదేవి అనే వృద్ధురాలి తరఫున ఈ కేసులో సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది వైభవ్ గగ్గర్ వాదనలు వినిపించారు. వీధికుక్కల దత్తతపై ఒక విధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలని.. ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. దీనికి జస్టిస్ సందీప్ మెహతా.. "నేను ఇక్కడికి పదోన్నతిపై 2011లో వచ్చా. అప్పట్నుంచీ ఇప్పటిదాకా నేను విన్న అతి సుదీర్ఘమైన వాదనలు ఇవే. ఇప్పటిదాకా మనుషుల గురించి, అనాథ పిల్లల దత్తత గురించి ఎవరూ ఇంతలా వాదించలేదు" అని తీవ్రవ్యాఖ్యలు చేశారు. "వీధికుక్కలకు సంబంధించిన అంశాలు భావోద్వేగపూరితమైనవి" అని మరో సీనియర్ న్యాయవాది మేనక పేర్కొనగా.."ఆ భావోద్వేగాలు కేవలం కుక్కల పట్ల మాత్రమే కనిపిస్తున్నాయి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. విచారణను 20కి వాయిదా వేసింది.

**వితంతు కోడలికి మామ నుంచి భరణం**

మామకు చెందిన ఎస్టేట్ నుంచి వితంతువైన కోడలికి భరణం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మామ మరణించిన తరువాత కూడా ఆ ఎస్టేట్ ద్వారా భరణం పొందే హక్కు ఆమెకు ఉందని తెలిపింది. హిందూ లా ప్రకారం ఆశ్రితులను పోషించే బాధ్యత వారసులు అందరిపైనా ఉంటుందని తెలిపింది. ఆ వితంతువుకు ఆదాయ మార్గం లేనప్పుడు ఆమెను ఆశ్రితురాలిగా పరిగణించాలంది.

# కవితకు నో ఎంట్రీ

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యా నించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురిం చి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు.

**గెలిచే అభ్యర్థులకే టికెట్**

సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొ ట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విష యంలో మంచి స్పందన వస్తోందని నమ్ము తున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్ల ఇస్తా మని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇ స్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. ము న్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**ఆ సెంటిమెంట్‌తో ఓట్లు అడగం..**

బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదన్నారు మహేశ్ కుమార్. మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవని అన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధమేంటి అని ఆయన ప్రశ్నించారు. తాము హిందూ ఆచారాలను పాటిస్తామని.. కానీ హిందూ సెంటిమెంట్‌తో ఓట్లు అడగమని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందన్నారు పీసీసీ చీఫ్. మంత్రుల కు, సీఎంకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ తేల్చిచెప్పారు. ఇతర మంత్రుల శాఖల్లో ముఖ్యమంత్రి తలదూర్చరన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడించారు. డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు.

**శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన**

కేసీఆర్.. కుమారుడికి ఒక జిల్లా, కూతురికి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని పీసీసీ చీఫ్ ఆరోపణలు గుప్పిం చారు. కేసీఆర్ అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని మండిపడ్డారు. శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన చేయాలని కమిటీ వేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌ను ఎవరు ముట్టుకున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ గాబరాపడుతున్నారని ప్రశ్నించా రు. వ్యక్తిగత జీవితాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. మహిళా అధికారులపై ఆధారాలు లేకుండా వార్తలు రాస్తే ఎంత ఇబ్బంది పడతారో అర్థం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాను కట్టడి చేయాలన్నారు. పదేళ్లలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని? రెండేళ్ల లో ఇచ్చిన ఉద్యోగాలు ఎన్నో నిరుద్యోగులు అర్థం చేసుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# అట్టుడుకుతున్న ఇరాన్

మొదటి పేజీ తరువాయి...

నిరసనకారులను ఉగ్రవాద గ్రూపులుగా అభివర్ణిస్తూ, వారి మరణాల గురించి కాకుండా.. ఘర్షణల్లో చనిపోయిన భద్రతా బలగాలను కీర్తించింది. "దేశవ్యాప్తంగా జరిగి సాయుధ, ఉగ్రవాద గ్రూపుల నిరసనలను అణచివేసే క్రమంలో భారీ సంఖ్యలో చాలా మంది అమరులు అయ్యారు" అని ఇరాన్ అమరుల ఫౌండేషన్ నేత అహ్మద్ మౌసావి పేర్కొన్నట్టు వార్తను ప్రసారం చేసింది. ఇక గురువారం రాత్రి నుంచి ఆందోళనకారులపై ఇరాన్ భద్రతాదళం ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌తోపాటు బసిజ్ మిలీషియా గ్రూపు కాల్పులకు దిగాయని.. 12 వేల మందికిపైగా మరణించారని, వేలాది మంది గాయపడ్డారని 'ఇరాన్ ఇంటర్నేషనల్' వార్త సంస్థ కథనం ప్రచురించింది. ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ స్వయంగా కాల్పులకు ఆదేశాలు ఇచ్చారని ఆరోపించింది. నిజానికి ఇరాన్‌లో ఇంటర్నెట్‌ను పూర్తిగా నిలిపివేయడం, విదేశాలకు ఫోన్‌కాల్స్‌ను నిషేధించడంతో గత ఐదారు రోజులుగా.. అక్కడేం జరుగుతోందో బయటి ప్రపంచానికి ఎలాంటి సమాచారం అందలేదు. మంగళవారమే విదేశాలకు ఫోన్‌కాల్స్‌ను పునరుద్ధరించారు. దీనితో ఇరాన్‌లోని అధ్యక్ష కార్యాలయ వర్గాలు, స్థానిక నేతలు, అధికారులు, ఆస్పత్రుల నుంచి సేకరించిన సమాచారాన్ని ఉటంకిస్తూ ఇరాన్ ఇంటర్నేషనల్ సంస్థ '12 వేల మంది ఇరానీయులను చంపి నిశ్శబ్దంగా ఉండలేరు' అంటూ కథనం ప్రచురించింది. "ఇరాన్‌లో విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ నిలిపివేయడం, వార్తా సంస్థలపై నియంత్రణలు పెట్టడం వంటి చర్యలు కేవలం భద్రత కోసం కాదు. నిజాలను తొక్కిపెట్టడం కోసమే. ఇరాన్‌లోని 31 రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో స్థానికుల నుంచి అధ్యక్ష కార్యాలయం వర్గాలదాకా సమాచారం సేకరించి, క్షుణ్నంగా విశ్లేషించాం. గురు, శుక్రవారాల్లో కనీవినీ ఎరుగని రీతిలో అణచివేత, హింస చోటు చేసుకున్నాయి. భద్రతాదళాలు కావాలనే ప్రణాళికతో కాల్పులు జరిపాయి. 12 వేల మందికిపైగా మరణించారు. వేలాది మంది గాయపడ్డారు. మృతుల్లో చాలా వరకు 30 ఏళ్లు, ఆలోపు వయసున్న యువతే. దారుణ మారణకాండను ఎక్కువకాలం కప్పిపుచ్చలేరు. వాస్తవాలు బయటికి వస్తాయి.." అని పేర్కొంది. ఇక మృతుల సంఖ్యపై ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, ఇరాన్ ప్రభుత్వం తుది ఘడియల్లో ఉందని, ఆ ప్రభుత్వానికి ఇక రోజులు, వారాలు మాత్రమే మిగిలి ఉన్నాయని జర్మనీ చాన్స్‌లర్ మెర్జ్ పేర్కొన్నారు. ఇరాన్ అధికారులు తక్షణమే ఆందోళనకారులపై హింసకు ముగింపు పలకాలన్నారు. 'ఏదైనా ప్రభుత్వం బలప్రయోగం ద్వారా అధికారాన్ని కాపాడుకుంటుంటే.. ఆ ప్రభుత్వం ముగింపు దశకు చేరినట్టే. ఇప్పుడు మనం ఇరాన్ ప్రభుత్వ చివరి రోజులను చూస్తున్నాం' అన్నారు.

# 'వీబీ-జీ రామ్‌జీ' ఎందుకు వద్దు

మొదటి పేజీ తరువాయి...



గతంతో పోలిస్తే ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.17 వేల కోట్లు కేటాయించబోతోంది. తెలంగాణకి రూ.340 కోట్లు అదనంగా వస్తాయి..ఇంత గొప్ప పథకం ఎందుకు వద్దు... ఈ పథకాన్ని అడ్డుకోవాలని చూడటం కాంగ్రెస్ నీచ రాజకీయాలకు నిదర్శనం' అని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరును తీసేయడంపై కాంగ్రెస్ అవనసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. ముందుగా ఈ పథకానికి మహాత్ముడి పేరు కాంగ్రెస్ పెట్టలేదని చెప్పారు. పాలకులు మారినపుడు పథకాల పేర్లు మారడం సహజమేనన్నారు. గతంలో వాల్మీకి, అంబేద్కర్ పేర్లతో వాజ్‌యేయి ప్రభుత్వం వాంబే స్కీం పేరుతో ఇళ్ల నిర్మాణ పథకాన్ని ప్రవేశపెడితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వారి పేర్లను తొలగించి ఇందిరాగాంధీ ఆవాస్ యోజన పథకంగా మార్చిందని గుర్తు చేశారు కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్. హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు ఎన్టీఆర్ పేరుండగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా నామకరణం చేసిన విషయాన్ని మరిచిపోయారా అని ప్రశ్నించారు. వీబీ జీ రామ్‌జీ పథకం అనేది గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు గ్రామానికి దీర్ఘకాలిక ఆస్తులు కూడబెట్టేందుకు ఉద్దేశించినదని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఏటా రూ.86 వేల కోట్లను ఖర్చుచేసినా గ్రామానికి ఆస్తులు పెద్దగా పెరుగలేదని, తవ్విన గుంతలే తవ్వడం వంటి పనులే చేశారని విమర్శించారు. ప్రభుత్వ అంచనా ప్రకారం ఈ నూతన చట్టబద్ధ ఉపాధి హామీ పథకం అమలు వల్ల ఏటా రూ. 1,51,282 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ పథకంలో కేంద్ర, రాషా?ట్రల భాగస్వామ్యం తప్పనిసరి అని, ఇందులో కేంద్రం వాటా 95,692 కోట్లు కాగా అన్ని రాషా?ట్రల వాటా 55,589 కోట్లు, గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా ఈ ఏడాది 17 వేల కోట్లు అదనంగా కేంద్రం ఖర్చుచేయబోతుందన్నారు. ఈపథకం సమర్థవంతంగా అమలయ్యేందుకు పరిపాలనకు సంబంధించిన నిధులను 6 నుంచి 9శాతానికి పెంచామన్నారు. ఉపాధి పనుల ఎంపిక గ్రామసభల ద్వారా జరుగుతుందని, ఆ పనుల ద్వారా గ్రామానికి ఆస్తులను నిర్మించాలన్నదే ప్రజలు నిర్ణయిస్తారని, కేంద్ర పభుత్వం గైడ్‌గా వ్యవహరిస్తోందే తప్ప అజమాయిషీ చేయదని అన్నారు. ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెసకు అక్కసు ఎందుక ని ప్రశ్నించారు. ఉపాధిహామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ నాయకులు నీచ రాజకీయడం సిగ్గుచేటని విమర్శించారు. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేసిన ఘాంధీ వారసులు కాంగ్రెస్ నేతలని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించిన గాంధీ ఆశయాలను నీరుగార్చారని, కాంగ్రెస్ అంటే జవహర్‌లాల్‌నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ వీళ్ళే కదా... మహాత్మాగాంధీ నిజంగా బతికుంటే మిమ్మల్ని మీ ఘాంధీ కుటంబ వారసులను చూసి పైనున్న గాంధీ ఆత్మక్షోభిస్తుందని,పథకాల మార్పుపై కాంగ్రెస్ చేస్తే సంసారం, మేము చేస్తే వ్యభిచారమా అని బండి సంజయ్ ప్రశ్నించారు. శ్రీరాముడి పేరును బతికినంత కాలం పెట్టుకుంటాం.. మాకార్యకర్తలు ఎక్కడికి పోయినా జై శ్రీరాం అంటారు.. మా ఊపిరి ఆగిపోయే క్షణంలో కూడా భారతమాతాకీ జై... జైశ్రీరాం అంటాం... నక్సల్స్ కాల్చి చంపుతుంటే కూడా భారతమాతాకీ జై.. జై శ్రీరాం అని నినదించిన చరిత్ర బీజేపీది.. రాముడి బాటలో నడుస్తాం.. రాముడి ఆలయాలను నిర్మిస్తాం.. మీకు నొప్పి ఏంటని సంజయ్ ప్రశ్నించారు. దేశంలో అనేక పథకాలు కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో నడుసున్నవే కదా... ఈ పథకానికి రాషా?ట్రల భాగస్వామ్యం కల్పిస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఉపాధి కూలీల వేతనాలే సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలా మాట్లాడేది అంటూ సంజయ్ ఎద్దేవా చేశారు. జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ విషయంలో కేసీఆర్ ఇష్టానుసారంగా వ్యవహరించారని, కుటుంబ ఆస్తులను పంచినట్లుగా కొడుకు, కూతురు, అల్లుడి కోసం జిల్లాను ఏర్పాటు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరులో చేస్తే ఇబ్బందులు తప్పవని, తక్షణమే అఖిలపక్షం ఏర్పాటు చేయాలని, ప్రజాభిప్రాయ సేకరణ జరుపాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ స్టాండ్ క్లియర్‌గా ఉందని, మతపరమైన రిజర్వేషన్లను తొలగించాల్సిందేనని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను తొలగించి బీసీలకు రిజర్వేషన్లను అమలుచేసి తీరుతామని సంజయ్ అన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ, మాజీ ఎంపీపీ వాసాల రమేశ, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

**కరీంనగర్‌పై కాషాయ జెండా ఎగురవేస్తాం**

కరీంనగర్ టౌన: స్మార్ట్‌సిటీ, స్వచ్ఛభారత, అమృత సహా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారానే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని, త్వరలో జరిగే కార్పొరేషన ఎన్నికల్లో కరీంనగర్‌పై కాషాయ జెండా ఎగురవేయడం తథ్యమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కరీంనగర్‌లో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి జరిగిందని, జరుగుతోందని గుర్తించిన ప్రజలు ఈసారి బీజేపీకి ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేషనకు అర్బన ఇనఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి 50 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని, వీటిలో కేంద్ర వాటా 40 కోట్లు అని తెలిపారు. వీటితో నగరంలో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామన్నారు. అన్ని పార్టీలకు చెందిన నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని సంజయ్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల టికెట్ల కేటాయింపులో కాషాయ కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. అవినీతి ఆరోపణలు, రౌడీషీట్లు లేని వారినే బీజేపీలో చేర్చుకుంటామని సంజయ్ స్పష్టం చేశారు.

# విద్యుత్ అధికారుల ప్రజా బాట కార్యక్రమం




గొల్లపల్లి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి,రాపల్లి గ్రామలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు.విద్యుత్ శాఖ అధికారులు ఏడిఈ వరుణ్ కుమార్, గొల్లపల్లి ఏఈ రాకేష్ కుమార్, ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ విద్యుత్ సరఫరా పరిస్థితులను సమీక్షించి, ప్రజల నుండి విద్యుత్ సమస్యలు, ఫిర్యాదులను ప్రత్యక్షంగా స్వీకరించారు.ముఖ్యంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యుత్ తీగలకు దగ్గరగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, పాత వైర్లు, దెబ్బతిన్న స్తంభాలు, వేలాడే తీగలు ఉంటే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి, వాటిని వెంటనే మరమ్మత్తులు చేసి అవసరమైనా చోట కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దీనికి విద్యుత్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ప్రజా బాట కార్యక్రమం ద్వారా గ్రామస్తుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములపల్లి సర్పంచ్ సల్లూరి శోభన్, ఉప సర్పంచ్ గడ్డం రాజేందర్, రాపల్లి సర్పంచ్ బుర్ర సుధారాణి భూమయ్య, ఉప సర్పంచ్ నల్ల ప్రిథ్వీరాజ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఆర్.జి.పి సేవ సమితి



గొల్లపల్లి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి :

గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ఉతేమ్ వెంకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో గ్రామానికి చెందిన ఆర్.జి. పి సేవ సమితి సభ్యులు ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రజలు తమకు తోచిన విధంగా డబ్బులు పోగు చేసి వచ్చిన 15500 పదిహేను వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. గ్రామంలో నిరుపేద కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆర్.జి.పి సేవ సమితి సభ్యులు ముందు ఉండి గ్రామ ప్రజల సహకారంతో డబ్బులు పోగు చేసి ఆర్థిక సాయాన్ని మృతుల కుటుంబాలకు అందజేస్తున్నారు. దాతలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .ఓదార్చే మాటలకన్నా సహాయం చేసే చేతులె మిన్న అన్న నినాదంతో ముందుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో గంగాదేవిపల్లె సర్పంచ్ కొలకాని జలంధర్,కాసారపు ప్రవీణ్ గౌడ్ , కాళ్ళ రమేష్ ఆర్.జి.పిసేవా సమితి అడ్మిన్ శ్రీపతుల శంకరయ్య, కొండ రాజు' రామ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ వివరాలను వెల్లడించిన కమిషనర్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి13(ప్రజా కలం) మున్సిపాలిటీలోని 26 వార్డులలో సంబంధించి పోలింగ్ స్టేషన్ల జాబితాను నోటీసు బోర్డుపై ఉంచినట్లు మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం 26 వార్డులకు సంబంధించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాను మున్సిపల్ కార్యాలయ నోటీసు బోర్డు పై ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, డిప్యూటీ ఈ ఈ నాగేశ్వరరావు, మేనేజర్ వెంకటలక్ష్మి, టిపిఓ రాజేంద్ర ప్రసాద్, టి పి ఎస్ అశోక్, ఆర్ ఓ మీర్జా అజ్మతుల్ల బెగ్, ఇంఛార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, జె ఏ ఓ రమేశ్, టి యం సి శివ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

## - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లి,జనవరి13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, వారి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10,11 వార్డుల్లో 36 మంది లబ్ధిదారులకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆయన భూమి పూజ నిర్వహించి,అనంతరం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని,సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడికి అందేలా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు 400 ఎస్ఎఫ్‌టీ కి తగ్గకుండా,600 ఎస్ఎఫ్‌టీకి మించకుండా జాగ్రత్త వహించాలని లబ్ధిదారులకు సూచించారు. గత పాలకులు డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో ఎన్నికల వేళ మోసపూరిత హామీలు ఇచ్చి కాలయాపన చేశారని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,మున్సిపల్ అధికారులు,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రంగంపల్లి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన

## -జనసేన సీనియర్ నాయకుడు మూల హరీష్ గౌడ్



పెద్దపల్లి,జనవరి13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) రాబోయే పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఘన విజయం సాధించడమే లక్ష్యంగా రంగంలోకి దిగుతోందని ఆ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు మూల హరీష్ గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన పలువురు జనసేన నాయకులతో రాబోయే ఎన్నికల వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఏళ్లుగా పేరుకుపోయిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం,పారదర్శకమైన అవినీతి రహిత పాలన కోసం జనసేన కట్టుబడి ఉందన్నారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల మెరుగుదల,అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ,స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అంశాలపై తమ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో నిబద్ధత కలిగిన,ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న యువతకు మరియు సమర్థులైన వారికి వార్డుల్లో అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశం కల్పిస్తామని ఆయన ప్రకటించారు. సామాజిక న్యాయాన్ని పాటిస్తూ,అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యం దక్కేలా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు. జనసేన అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను, ఆయన సిద్ధాంతాలను ప్రతి గడపకూ తీసుకెళ్లి ప్రజల మద్దతు కూడగడతామని చెప్పారు. గత పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ,ప్రజల పక్షాన నిలబడి పెద్దపల్లి మున్సిపాలిటీలో సరికొత్త రాజకీయ మార్పు తీసుకొస్తామని హరీష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# 108 సేవల పటిష్టతకు ఆకస్మిక తనిఖీలు




## -డీపీఎం భూమా నాగేందర్

పెద్దపల్లి,జనవరి13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లా కేంద్రంలో 108 అంబులెన్స్‌ల పనితీరును ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేందర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల్లోని వైద్య పరికరాల లభ్యత,మందుల నిల్వలు మరియు రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం భూమా నాగేందర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందిన వెంటనే సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకోవాలని,ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించి విలువైన ప్రాణాలను కాపాడేలా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని సూచించారు. సేవల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని,ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ తనిఖీల ద్వారా సేవల పనితీరును మరింత పటిష్టం చేయడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ జంపల కుమారస్వామి,108 సిబ్బంది పడదాం కుమార్,సురేష్,పూరెల్ల అఖిల్,షాగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట సర్పంచు జీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణకుమార్ సతీమణి కాంత కుమారి

ఎండపల్లి, జనవరి 13 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామ పంచాయతీ ఆవరణం లో గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యం లో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారి హాజరై ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం ప్రథమ బహుమతి నాయిని పద్మ 9 గ్రాముల వెండి ద్వితీయ బహుమతి గంగదారి జయశ్రీ 6 గ్రాముల వెండి తృతీయ బహుమతి కొత్తపెల్లి సప్న లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది అలాగే మిగతా పోటీలో పాల్గొన్నా అందరికీ ప్రోత్సాహక బహుమతులు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 26 జనవరి రోజున బహుమతులు ప్రధానం చేస్తామని గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి తెలియ జేసినారు సర్పంచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సంద ర్భంగా మన సంస్కృతి



సాంప్ర దాయాలను కాపాడాలని గ్రామం లోని మహిళా మనులకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ క్రాంతి వార్డు మెంబర్స్ మాజీ సర్పంచులు నాయకులు అంగన్వాడీ టీచర్స్ ఏఎన్ఎం ఆశ వర్కర్స్ ఫీల్డ్ అసిస్టెంట్స్ గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు మహిళా మణులు పాల్గొన్నట్లు సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి తెలిపారు.

# వ్యవసాయ అధికారిణి కి సర్పంచ్ సన్మానం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి 13 (ప్రజా కలం) వేంపేట్ గ్రామానికి విధుల్లో భాగంగా వచ్చిన వ్యవసాయ అధికారిని దీపిక ను, విస్తరణ అధికారిని మమత ను గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైతులు వెల్మల రాజారెడ్డి, నల్ల శేఖర్ రెడ్డి, తుమ్మల మహేందర్ రెడ్డి, గన్యారపు రాములు,కారోబార్ భూమాచారి, పెంటపర్తి లత తదితరులు ఉన్నారు.



# రిపబ్లిక్ డే వేడుకల్లో తెలంగాణ ఒగ్గు వైభవం

## ఢిల్లీ పరేడ్‌కు పెద్దపల్లి కళాకారుడు శివయ్య ఎంపిక

పెద్దపల్లి,,జనవరి13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర వేడుకల్లో తెలంగాణ జానపద కళా వైభవం ప్రతిబింబించనుంది. సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన 30 మంది ఒగ్గుడోలు కళాకారుల బృందంలో పెద్దపల్లి జిల్లా ధర్మారం



మండలం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన బొప్పనపల్లి శివయ్యకు చోటు దక్కింది. జనగామ జిల్లా మాణిక్యపురం గ్రామానికి చెందిన డాక్టర్ ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రంలోని ఆరు జిల్లాల నుండి అత్యుత్తమ కళాకారులను ఎంపిక చేయగా, అందులో శివయ్య ఒకరు.వీరంతా ఇప్పటికే ఢిల్లీ చేరుకుని,ఈ నెల 25 వరకు అక్కడ నిర్వహించే రిహార్సల్స్‌లో పాల్గొంటారు. అనంతరం 26న ఢిల్లీలోని ప్రతిష్టాత్మక కర్తవ్యపథ్ వేదికగా జరిగే పరేడ్‌లో తమ ఒగ్గుడోలు విన్యాసాలతో దేశ ప్రజలను అలరించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రదర్శనలు ఇచ్చే తమ కళకు తొలిసారిగా ఢిల్లీ పరేడ్‌లో అవకాశం రావడం పట్ల శివయ్య హర్షం వ్యక్తం చేస్తూ,ఇది తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా తనను ప్రోత్సహించిన గురువులు డాక్టర్ ఒగ్గు రవి,సాయిల్ల మల్లేశం,కుంట సదయ్య,బొప్పనపల్లి ఐలయ్యలతో పాటు తన గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాకలం

బుధవారం, జనవరి 14, 2026


# అందరి చూపు మోడీ వైపు

ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డ చందంగా మారింది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిస్థితి.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి ఇప్పుడు భారత్‌పై బాంబు పేల్చాలని నిర్ణయించాడు. రష్యాను ఒప్పించడమో.. ఢీకొనడం సాధ్యం కాక.. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్న భారత్‌పై భారీగా టారిఫ్ విధించేందుకు పావులు కదుపుతున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షిక ఆంక్షల చట్టానికి అంగీకారం తెలిపారు. సెనేటర్ గ్రాహం ఎక్స్‌లో పోస్ట్ పెట్టి ట్రంప్‌తో చర్చలు జరిపినట్లు వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారాన్ని యుఎస్ పొందుతుంది. వచ్చే వారంలో ఓటింగ్ జరుగనుంది. పుతిన్ యుద్ధానికి పరోక్షంగా నిధులు అందించడానికి భారత్, చైనా కారణమని ట్రంప్ ఆరోపణ. చైనా ప్రపంచంలోని అతిపెద్ద రష్యన్ చమురు కొనుగోలుదారు, భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ ఆంక్షలు రక్తపాతానికి మద్దతును కట్టడి చేస్తాయని గ్రాహం వాదన. గతేడాది భారత దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించినట్లే ఇప్పుడు మరింత గట్టిగా ఉంటుంది. భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పంద చర్చలు కొనసాగుతున్నాయి. ఈ బిల్లు ఆంక్షలు ఈ సంభాషణలను ప్రభావితం చేస్తాయి. భారత్ ఆర్థిక వ్యవస్థకు చమురు ధరల పెరుగుదల భారాన్ని మోపవచ్చు. పుతిన్ శాంతి మాటలు చెబుతూనే యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని గ్రాహం విమర్శించారు. ఈ ఆంక్షలు మాస్కో ఆదాయాలను తగ్గించి ఉక్రెయిన్‌కు మద్దతును బలోపేతం చేస్తాయి. బ్రెజిల్ వంటి ఇతర దేశాలు కూడా ఈ జాబితాలో చేరతాయి. ఈ చర్య భారత్‌కు రష్యన్ చమురు ఆధారాన్ని ప్రశ్నిస్తుంది. ప్రత్యామ్నాయ మూలాలు కనుగొనడం, యుఎస్‌తో దౌత్య చర్చలు జరపడం అవసరం. ట్రంప్ విధానం ఉక్రెయిన్ యుద్ధాన్ని త్వరగా ముగించే అవకాశాన్ని కల్పిస్తుంది. కానీ ఆర్థిక సవాళ్లను తెచ్చిపెడుతుంది. ట్రంప్ పాలిటిక్స్‌లో కొత్త మలుపు ఇది. వెనుజువెలాలోకి అమెరికా సైనికులను పంపించి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను కిడ్నాప్ చేశారు. ఈ క్రమంలో ఆ దేశంలోని చైనా, రష్యా డిఫెన్స్ సిస్టం విఫలమయ్యాయి. దీంతో అమెరికా ఆపరేషన్ విజయవంతమైంది. దీంతో ట్రంప్‌కు అహంకారం తలకెక్కింది. దీంతో క్యూబా, ఇరాన్, కొలంబియా, మెక్సికోతోపాటు భారత్‌ను టార్గెట్ చేశారు. వెనెజువెలాలో మదురో దంపతులను లక్ష్యంగా చేసుకుని యుఎస్ విజయవంతమైంది. రష్యా ఎస్?300, చైనా రాడార్లు అమెరికా చొరబాటును పసిగట్టలేకపోయాయి. దీంతో యుఎస్ ఆయుధాల ఆధిపత్యాన్ని నిరూపించింది. ఈ సంఘటన ఆయిల్ వనరులపై యుఎస్ ఆకాంక్షలను స్పష్టం చేస్తోంది. వెనుజువెలాలోని 303 బిలియన్ బ్యారెళ్ల క్రూడ్ ఆయిల్‌ను తరలించుకుపోవడానికి యుఎస్ కంపెనీలను ట్రంప్ ప్రోత్సహిస్తున్నారు. వెనుజువెలాలో విజయం తర్వాత ట్రంప్ ఇప్పుడు మరో ఐదు దేశాలపై ఫోకస్ పెట్టాడు. వెనెజువెలాపై ఆధారపడి ఉన్న క్యూబాను త్వరగా కూల్చివేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయిల్ సరఫరాలు ఆగిపోతే ఇది సులభమవుతుందని వ్యూహం. అందుకే క్యూబాను ఫస్ట్ టార్గెట్ చేశారు. క్యూబాకు చెందిన మచాడో కూడా అమెరికాకు మద్దతు ఇస్తున్నారు. ఇరాన్‌పై మునుపటి దాడుల్లోనూ రష్యన్ టెక్నాలజీ విఫలమైంది. కొలంబియా అధ్యక్షుడు పెట్రోతో మాటల యుద్ధం ఉధృతమైంది. ఈ దేశాల్లో పాలన మార్పులు లక్ష్యంగా యుఎస్ ఒత్తిడి పెరుగుతోంది. కానీ పెట్రో బలంగా నిలబడ్డారు. ట్రంప్‌కు సవాల్ చేస్తున్నారు. అయితే కొలంబియా మెక్సికో పక్కనే ఉంది. అందుకే దానిని కూడా ఆక్రమించి చూస్తున్నారు. అమెరికా కోర్టుల ప్రకారం ఇవి తప్పు చేస్తున్నాయి కాబట్టి అక్కడి ప్రభుత్వాలను కూలుస్తామని ట్రంప్ అంటున్నారు. అక్రమ వలసలు, మాదకాలు కారణంగా మెక్సికోను లక్ష్యంగా చేసుకుని యుఎస్ సైనిక చర్యలు ఆలోచిస్తోంది. సరిహద్దు భద్రతకు ఇది ముఖ్యమని ట్రంప్ వాదన. నాటో సభ్య దేశమైన డెన్మార్క్ భూభాగం గ్రీన్‌లాండ్‌ను యుఎస్ కోరుతోంది. భద్రతా కారణాలతో ఈ డిమాండ్ ప్రపంచవ్యాప్త చర్చనీయాంశం. ఇది యుఎస్ ప్రభావాన్ని ఈ ప్రాంతంలో విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుంది. ట్రంప్?మోదీ మధ్య వ్యాఖ్యలు ఉధృతమవుతున్నాయి. రష్యా నుంచి ఆయిల్ దిగుమతులు, టారిఫ్‌లు, మొక్కజొన్న వ్యాపారం విషయాల్లో యుఎస్ ఒత్తిడి పెరిగింది. షెల్ ఆయిల్ కొనుగోళ్లకు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటోంది. భారత్ మౌనంగా ఉండి స్వంత ఆస్థాను కాపాడుకుంటోంది. యుఎస్ ఆయుధాలు అమ్మకాలకు ఈ సంఘటనలు ప్రచారం చేస్తున్నాయి. మన దేశం మీద అమెరికా ఇప్పటికే 50% టారిఫ్ విధిస్తోంది. అప్పట్లో అమెరికా తీసుకున్న నిర్ణయం వల్ల భారత్ కుప్పకూలుతుందని అందరూ అనుకున్నారు. వారు అనుకున్నట్టుగానే స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోయింది. సంపద మొత్తం ఆవిరి అయిపోయింది. ఆ తర్వాత నెమ్మదిగా పరిస్థితి మారిపోయింది. అప్పటి మాదిరిగా కాకపోయినప్పటికీ, అమెరికాకు భారత్ నుంచి ఎగుమతులు వెళ్తూనే ఉన్నాయి. వాస్తవానికి ఈ సుంకాల వల్ల అమెరికాలో ఉన్న కస్టమర్ల మీదనే భారం ఎక్కువగా పడుతుంది. ట్రంప్ వల్ల అమెరికాలో ఆ వస్తువులను కొనేవారికి ఆర్థికంగా భారం పెరిగింది. ఈ ఎఫెక్ట్ ఇండియన్ కంపెనీల ఎగుమతుల మీద కాస్త ప్రభావం చూపించింది. అంతేగాని ఆ సంస్థలు భారీగా నష్టాలు చవిచూసిన దాఖలాలు లేవు. ఇప్పుడు ట్రంప్ చెబుతున్నట్టుగా 500% సుంకాలు విధించినప్పటికీ ఎగుమతులు కాస్తలో కాస్త క్షీణిస్తాయి. అయితే అమెరికా మార్కెట్లో భారతదేశం నుంచి వచ్చే వస్తువుల ధర పెరుగుతుంది. అలాంటప్పుడు అమెరికా ప్రజలు వాటిని ఒకవేళ ఎంచుకుంటే.. పెద్దగా ఇబ్బంది ఉండదు. అలాంటప్పుడు ట్రంప్ వెయ్యి శాతం సుంకాలు విధించినప్పటికీ పెద్దగా ఇబ్బంది ఉండదు. కాకపోతే అమెరికాకు భారత్ నుంచి ఎగుమతి వస్తువుల పరిమాణం తగ్గుతుంది.. 500% సుంకాలు విధిస్తామని ట్రంప్ చెప్పగానే భారత్‌లోని స్టాక్ మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. 8 లక్షల కోట్లు ఆవిరి అయిపోయాయి. వాస్తవానికి ఈ నష్టం స్టాక్ మార్కెట్ చరిత్రలో కొత్తది కాకపోయినప్పటికీ.. ట్రంప్ కు భయపడడం మొదలైతే.. అలానే ఇబ్బంది పెడుతూనే ఉంటాడు. కాస్త నిలబడి గట్టి సవాల్ విసిరితే అన్నీ మూసుకొని కూర్చుంటాడు. మోదీ తనను బతిమాడుతున్నాడని ట్రంప్ చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మోదీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మోదీ నిర్ణయంపైనే భారత ఎగుమతులు ఆధారపడి ఉంటాయి.

## నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగరావు ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...



ఇబ్రహీంపట్నం జనవరి 13 (ప్రజా కలం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలంలోని మర్యాదపూర్వకంగా కలిసిన భర్తీపూర్ గ్రామ ఉపసర్పంచ్ భీమ్ కారి అఖిలేష ఆయనతోపాటు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూడా శ్రీకాంత్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లల వెంకటరెడ్డి గోధుర్ సర్పంచ్ బండి రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో అలరించిన ముగ్గుల పోటీలు



ఇబ్రహీంపట్నం జనవరి 13 (ప్రజా కలం ప్రతినిధి)

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఇబ్రహీంపట్నంలో తెలంగాణ జనసమితి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో అతివలు పాల్గొని విజయవంతం చేశారు. ఇబ్రహీంపట్నంలోని గ్రామపంచాయితి ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీ ఉత్సవాలకు జనసమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ముగ్గులపోటీ కార్యక్రమానికి ఉపాధ్యాయురాళ్లు కవిత, సరిత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. మొదటి బహుమతిగా. ఒద్దె ఉషరాణి, అట్నాల ధనశ్రీ ,రెండవ బహుమతిగా జిల్లపెల్లి నిత్య గారు విజేతలుగా నిలిచారు.

పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ముగ్గులపోటీ కార్యక్రమానికి జనసమితి పార్టీ నాయకులు చింతకుంట శంకర్,కంతి రమేష్, గూడ రాజారెడ్డి, కాట దశరథ్ రెడ్డి, ఆశల గంగాధర్ జిల్లపెల్లి దిలీప్, పసునూరి మారుతి ఒద్దె సోమేష్,కంతి మోసే సంజీవ్, జిల్లా రాజేందర్, మల్లయ్య యాదవ్,చిన్న మల్లయ్య, కిషోర్ గౌడ్,నగేష్, తిరుపతి చారి,బంటు గణేష్,మహిళలు పురప్రముఖులు పాల్గొన్నారు.

# మండల బీజేవైఎం నూతన కార్యవర్గం

సుల్తానాబాద్,జనవరి13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

భారతీయ జనతా యువ మోర్చా మండల నూతన కార్యవర్గాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆదేశాల మేరకు,యువమోర్చా మండల అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి మంగళవారం ప్రకటించారు. బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులుగా కత్తి శ్రీకాంత్,దాసరి చందు,ఉపాధ్యక్షులుగా జెట్టి శ్రీనివాస్, చేలుకల శ్రీనివాస్ రెడ్డి,చాతరాజు అజయ్, అన్నడి సంజీవ్ రెడ్డి,కార్యదర్శులుగా గున్నాల శ్రీనివాస్,ఎగుర్ల తిరుపతి,నల్లవెల్లి బాలకృష్ణ,దొంతగాని హరీష్,కోశాధికారిగా ఆసరి కృష్ణ నియామకాలను ఖరారు చేసినట్లు పెర్కొన్నారు. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి,ప్రజా సమస్యలపై పోరాడేందుకు చురుకైన యువతతో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు పార్టీ నియమ నిబంధనలకు లోబడి,పార్టీ అభ్యున్నతికి కష్టపడి పనిచేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తమ నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి,మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ లకు, నియమించిన యువమోర్చా మండల అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి లకు నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

## ప్రమాదాలు నివారించడమే లక్ష్యం - పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి



పెద్దపల్లి,జనవరి13:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు ఎన్నో పోతున్నాయని వాటి వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దబొంకూరు గ్రామంలో అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, ఏసీపీ జి.కృష్ణ హాజరై ప్రమాదాల బారిన పడి నష్టపోయిన కుటుంబాల ఆర్థిక స్థితి,వారి బాధలను తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారు డ్రైవ్ చేసేపుడు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. వాహనాలు నడిపే వారి మద్యం సేవించారాదని అలా చేసిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని,వారు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అనంతరం గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్,పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్,గ్రామాల సర్పంచ్ లు కాల్వల తిరుపతి,రిక్కా-సంతోష్,వార్డు సభ్యులు,ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజారాంపల్లి వారసంతలో అరైవ్ అలైవ్

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

### - జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు

### - వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో




ఎండపల్లి, జనవరి 13 : ( ప్రజా కలం ప్రతినిధి )

రాజారాంపల్లి వారసంత లో అరైవ్, అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించిన వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ లో భాగంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ను మంగళవారం రోజున రాజారాం పల్లి వార సంతలో నిర్వహించడం జరిగింది. ఇట్టి అవగాహన కార్య క్రమం లో వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు ముఖ్యంగా హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం చేయకూడదని వివరించారు. రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు తమ కుటుంబ సభ్యులు మరియు ఇతర రోడ్డు వినియోగ దారుల ప్రాణాలను కాపాడుకో వచ్చని ప్రమాదాల నివారణ మరియు అత్యవసర సమయం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించటం జరిగింది. అందరూ విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ రోడ్డు భద్రతను సామూహిక బాధ్యతగా తీసుకుని అరైవ్ అలైవ్ లక్ష్యాన్ని సాధించాలని విజ్ఞప్తి చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యాపారులు, కొనుగోలుదారులు, వాహనదారులు మరియు గ్రామ ప్రజలు మరియు వెల్గటూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

# రైతు బీమా చెక్కు అందజేత



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి 13(ప్రజా కలం) ఆర పేట గ్రామానికి బొజ్జ దేవయ్య అనే రైతు మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జ్ నర్సింగారావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమిరెడ్డి విజయ ఆజాద్ లు రైతు బీమా రూ. 5 లక్షల రూపాయలు చెక్కును ఆయన కుమారుడు బొజ్జ అనిల్ కు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఎన్నో పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీ, కాంగ్రెస్ పార్టీ పాలనలో అధికారం చేపట్టిన తర్వాత దేశంలోనే ప్రథమ స్థాయిలో పంటలు పండిస్తున్నారని వెల్లడించారు. రైతు బీమా ద్వారా అనారోగ్యంతో మరణించిన బొజ్జ దేవయ్య కుటుంబానికి రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ రూపాయలు అతని కుమారుడికి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, మాజీ కోఆప్షన్ పన్నాల మాధవరెడ్డి, అబ్దుల్ షకీల్, ధ్యావన పెల్లి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి 13(ప్రజా కలం)

పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని గోదాదేవి రంగనాదుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, ఆలయ కమిటీ చైర్మన్ మహాజన్ నర్సింలు పాల్గొన్నారు. అనంతరం రంగనాదుల స్వామివార్లకు భక్తులు ఒడి బియ్యం అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదం కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచాల రవీందర్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన

ఇబ్రహీంపట్నం జనవరి 13 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచనల మేరకు రోడ్డు అవగాహన ప్రమాదాల నివారణలో భాగంగా తలపెట్టిన ఎరైవే అలివేలు ప్రోగ్రామ్ ను ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ వద్ద ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాలను నివారించుటకు గల ముందస్తు సూచనలను తెలిపారు.

# పత్తి విక్రయాలు నిలిపివేత

### -మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పడిగెల ప్రవీణ్ కుమార్ రెడ్డి

### - 14 నుండి 18 వరకు వ్యవసాయ మార్కెట్ కు సెలవులు



పెద్దపల్లి,జనవరి 13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సంక్రాంతి పండుగలు మరియు వారాంతపు సెలవుల నేపథ్యంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు వరుసగా ఐదు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పడిగెల ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 14న భోగి,15న సంక్రాంతి,16న కనుమ పండుగల సందర్భంగా మార్కెట్‌కు సెలవు ఉంటుందని,ఆ తర్వాత 17,18 శని,ఆదివారాలు పత్తి క్రయవిక్రయాలకు సాధారణ విరామం ఉంటుందని పేర్కొన్నారు. వెరసి జనవరి 14 నుండి 18 వరకు మార్కెట్ యార్డ్‌లో పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేశారు. రైతులు ఈ విషయాన్ని గమనించి,పత్తి పంటను విక్రయానికి తీసుకురావద్దని కోరారు. తిరిగి జనవరి 19 నుండి మార్కెట్ యార్డ్ యధావిధిగా పునః ప్రారంభమవుతుందని ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

## ప్రజలు కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగను నిర్వహించుకోండి

### - ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మర్మం శంకరన్న



ప్రజాకలం ప్రతినిధి

ఎటపాక, జనవరి 13:

ఎటపాక మండలంలో అందరికి సన్నిహితుడు,ప్రజలు మనిషి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మర్మం. శంకరన్న ప్రజలందరూ సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఆంధ్ర ప్రదేశ్ లో సంక్రాంతి సందర్భంగా జరుగుతున్న ఆట పోటీలు మండలంలో కూడా సంక్రాంతి పండుగలు ఘనంగా,ఉత్సాహంగా కుటుంబం సభ్యులతో జరుపుకోవాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటించాలి

### - ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి




గొల్లపల్లి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామంలో రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మంగళ వారం నుండి పది రోజుల పాటు నిర్వహించనున్న ప్రాణాలతో సురక్షితంగా గమ్య స్థానానికి చేరుకోవడం అనే నినాదంతో రోడ్డు భద్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తూ, తగిన సూచనలు చేశారు రోడ్డుపైన ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వాహనాలు జాగ్రత్తగా నడపాలని మితిమీరిన వేగంతో వెళ్ళి ప్రాణాల మీదకి తెచ్చుకోవద్దని మైనర్లకు తల్లితండ్రులు వాహనాలు ఇస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో చిల్వకోడూరు గోవిందపల్లి, దట్నూర్, చందోలి గ్రామల సర్పంచులు, దాసరి తిరుపతి, మ్యక స్వామి,గంగారం, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రయాణం సురక్షితం కావాలి

### - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్




జగిత్యాల,(మెట్ పల్లి) ప్రతినిధి జనవరి 13 (ప్రజాకలం) : రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజలలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో "అరైవ్ అలైవ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజలందరికీ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక వేగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మూడు లక్షల వ్యయం తో పాఠశాలకు తాగు నీటి పనులు ప్రారంభం




ఎండపల్లి, వెల్గటూర్ జనవరి 13 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామం సర్పంచ్ ఆధ్వర్యంలో చకచక నడుస్తూన్న పైపు లైన్ పనులు గ్రామం లో ప్రాథమిక పాఠశాల లో గత కొద్దిరోజులుగా త్రాగు నీటి సమస్య తో ఉపాధ్యాయులు, విద్యార్థులు త్రాగునీటి సమస్య వాళ్ల బాధపడడం వల్ల ఈ విషయం గ్రామ సర్పంచ్ నల్ల తిరుపతి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే నీటి సమస్య విషయం పై స్పందించిన సర్పంచ్ నల్ల తిరుపతి గ్రామం లో ఉన్న మెయిన్ లైన్ నుండి డైరెక్ట్ గా పాఠశాల లోకి, చర్చి లోకి ఇంకా అక్కడి ఏరియా లో ఉన్న ఎల్లమ్మ గుడి వద్దకు మరియు మేకల బండ కాడ ఉండేవారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా హై స్పీడ్ తో వచ్చేట్టుగా ఏర్పాటు చేస్తున్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ నల్ల తిరుపతి, 6వ వార్డ్ మెంబర్ ఎర్రగొకుల శశికుమార్, క్యాతం రత్నాకర్, గంగారెడ్డి, పోషయ్య, రాజేష్, స్వామి, పోషమ్మ, అనిల్, రాకేష్, లు పాల్గొన్నట్లు సర్పంచ్ నల్ల తిరుపతి వార్డు నంబర్ ఎర్ర గోకుల శశి కుమార్ తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి

### ఈ నెల 18న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన

పాలేరు జనవరి 13( ప్రజా కలం న్యూస్) ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా మద్దులపల్లి జెఎన్టి యు ప్రాంతంలో



చేయవలసిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సంబంధిత అధికా రులతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ప్రోటోకాల్, శంకుస్థాపన పనులు, హెలిప్యాడ్ స్థలం, ఇతర ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ అలీమ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, ఏసిపి తిరుపతిరెడ్డి,పోలీస్ సిబ్బంది,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### - మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, జనవరి 13 (ప్రజాకలం) : రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ కోరారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు "అరైవ్ అలైమ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించి, ప్రతి పౌరుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను పూర్తిగా తగ్గించగలమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు




ప్రమాదాలు, మరణాలను తగ్గించడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వచ్చే పది రోజులపాటు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఎస్సై2 గంగాధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## వేగం..నీ కుటుంబానికి విషాదం కావొద్దు

### – పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ

పెద్దపల్లి,జనవరి13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్,రవాణా,ఆరోగ్య శాఖలు సంయుక్తంగా చేపట్టిన అరైవ్ అలైవ్-2026 రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని జెండా చౌరస్తాలో ఆటో డ్రైవర్లు,ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై భారీ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ హాజరై మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,ముఖ్యంగా హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ వినియోగించడం వల్ల ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు ఘోర ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు.అనంతరం సీఐ ప్రవీణ్ కుమార్,ట్రాఫిక్ సీఐ అనీల్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని,చిన్న నిర్లక్ష్యం కుటుంబాలను



రోడ్డున పడేస్తుందని పేర్కొన్నారు.జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు మాట్లాడుతూ వాహనాల రిజిస్ట్రేషన్,లైసెన్స్ కలిగి ఉండటంతో పాటు వాహనాల ఫిట్‌నెస్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు.ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అధికారులు వెల్లడించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు,బైక్ రైడర్లు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

## ప్రజలకు భోగి ,సంక్రాంతి, కనుమ పండగల శుభాకాంక్షలు

### - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల,(మెట్ పల్లి) ప్రతినిధి జనవరి 13 (ప్రజాకలం) : జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన తెలిపారు. కొత్త



ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు జీవితాలను ప్రారంభించాలని కోరారు. పంట చేతికి వచ్చిన ఆనందంలో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆకాంక్షించారు. పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా జరుపుకుంటూనే భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. కొత్త ఏడాదిలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ

### - కలెక్టరేట్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



జగిత్యాల,(మెట్ పల్లి) ప్రతినిధి జనవరి 13 (ప్రజాకలం) : సంక్రాంతి పండగను పురస్కరించుకుని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మహిళా ఉద్యోగినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కేవలం సంప్రదాయ ముగ్గులకే పరిమితం కాకుండా, "పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కారం) చట్టం – 2013" అనే సామాజిక ఇతివృత్తంతో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దంపతులు పాల్గొని, మహిళా ఉద్యోగినులు వేసిన ముగ్గులను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు భోగి, సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపుల నిరోధక చట్టం యొక్క గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. చట్టంపై అవగాహన: జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్ పి.పి.టి ప్రెజెంటేషన్ ద్వారా పోష్ చట్టం-2013 యొక్క ప్రాముఖ్యతను, ఫిర్యాదుల పరిష్కార విధానాలను వివరించారు. ప్రతి సంస్థలో అంతర్గత కమిటీల (ఐసీసీ) ఏర్పాటు ఎంత ఆవశ్యకమో అధికారులకు, ఉద్యోగులకు వివరించారు. విజేతల వివరాలు.. సృజనాత్మకతతో పాటు, చట్టం యొక్క అర్థాన్ని ముగ్గుల ద్వారా చాటిచెప్పిన విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు థీమ్ ఆధారంగా ఉత్తమ ముగ్గులు వేసిన వారికి అందించారు. ప్రోత్సాహక బహుమతులు: పోటీలో పాల్గొన్న మహిళా ఉద్యోగినులందరికీ జిల్లా కలెక్టర్ బహుమతులు పంపిణీ చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు: ఖమ్మం పోలీస్ కమిషనర్ నీల్ దత్



ఖమ్మం జనవరి 13( ప్రజా కలం న్యూస్) ఖమ్మం జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజుల పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలందరూ నిండు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పండుగ సమయంలో సురక్షితంగా ప్రయాణించాలని, ఇంట్లో విలువైన వస్తువులు ఉంచవద్దని, అనుమానాస్పద విషయాలను వెంటనే డయల్ 100కి తెలియజేయాలని కోరారు. అదేవిధంగా చైనీస్ మాంజా వాడొద్దని సూచించారు.

## బైక్ దొంగ అరెస్ట్



పెద్ద శంకరంపేట్ : జల్సాలకు అలవాటు పడి ఈజీమని సంపాదించడం కోసం బైకులు దొంగతనం చేసిన వట్పల్లి మండల పరిధిలోని పలువట్ల గ్రామానికి చెందిన బేగరి సాయిలు గత కొన్ని రోజులుగా బైకులు దొంగతనం చేస్తూ మంగళవారం పెద్ద శంకరంపేటలో అనుమానాస్పదంగా అరెస్ట్ చేసి జుడిసిఎల్ కస్టానికి పంపించినట్లు పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో పెద్ద శంకరంపేట మార్కెట్లో ద్విచక్ర వాహనం దొంగిలించాడు.. అదేవిధంగా నవీపేట్ మండలం లో గత సంవత్సరం జూలైలో ఒక బైకు. పంజాగుట్టలో గత సంవత్సరం అక్టోబర్ మాసంలో ఒక బైకు దొంగలించాడు. మంగళవారం పంజాగుట్టలో దొంగలించిన బైక్ పై పెద్ద శంకరంపేటలో తిరుగుతుండగా పోలీసులు పట్టుకొని విచారించారు.. నిందితుడు బైక్లు చోరీ చేసినట్లు ఒప్పుకోవడంతో అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట ఏఎస్ఐ సంగమేశ్వర్ పోలీస్ సిబ్బంది మల్లేశం తదితరులు పాల్గొన్నారు..

## రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### - పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి

పెద్ద శంకరంపేట్ : ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశానుసారం మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలోరోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా రహదారి నిబంధనల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.వాహనాలు నడిపేటప్పుడుతగినజాగ్రత్తలు పాటించాలి అన్నారు. వానలు సంబంధించిన ధ్రువపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట్ల రాములు.. పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు..



# పోరాటాలతోనే హక్కులను సాధించుకోవాలి



- పిలుపునిచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్
- వాడబలిజ క్యాలెండర్ ఆవిష్కరించిన మత్స్యశాఖ అధికారి
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హక్కులు కల్పించాలి
- వాడబలిజ సంఘం పుట్టి 25 సంవత్సరరాలు

వాజేడు జనవరి 13 (ప్రజాకలం)ములుగు జిల్లా,వాజేడు మండలం పెద్ద గొల్లగూడెం గ్రామంలో మంగళవారం జరిగినటువంటి వాడబలిజ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర వాడబలిజ కమిటీ,జిల్లా కమిటీ,మండల కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ వాడబలిజ అధ్యక్షులు దర్ర దామోదర్ మాట్లాడుతూ..మనమంతా ఐక్యతగా ఉండాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హక్కులు కల్పించాలని, వాడ బలిజ సంఘం పుట్టి 25 సంవత్సరాలు అవుతుందని గుర్తు చేశారు. గోదావరి నది నాసిక్ లో పుట్టి 1465 కిలోమీటర్ల మేర మన వాడబలిజలు విస్తరించి ఉన్నారని తెలిపారు.మన కులంలో ఉండేటటువంటి వ్యక్తులు విడిపోతే బలహీన పడతామని,కష్ట సమయాల్లో కలిసి కట్టుగా ఉంటే ధైర్యాన్నిస్తుందని,మనమంతా కలిసికట్టుగా ఉంటే విజయానికి మార్గం చూపుతుందన్నారు.భారీ బహిరంగ సభా ప్రాంగణమంతా మహిళలు, చిన్నారులతో కళకళలాడింది.ఎటువంటి సమస్య వచ్చినా తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం తరఫున ముందుంటామని తెలిపారు. వాడ బలిజల ఐక్యత వర్ధిల్లాలి, జై వాడబలిజ జై జై వాడబలిజ అంటూ నినాదాలతో సభ ప్రాంగణమంతా హోరెత్తించారు. ఈయొక్క భారీ బహిరంగ సభకు వివిధ జిల్లాల,గ్రామాల నుండి విచ్చేసినటువంటి భోజనము వసతులు కల్పించారు.ఈ కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు చింతూరి వెంకట్రావ్,అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడెంకి చందు,ఉపాధ్యక్షులు గార ఆనంద్,వ్యావస్థాపకులు దేనార్జన్ సీనియర్ నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, బొల్లె నరేష్,అల్లిసూరిబాబు, ములుగుజిల్లా ఉపాధ్యక్షులు గార తిరుపతి, మండల అధ్యక్షులు గార నాగార్జునరావు,వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడెంకి చందు,మండల అధికారి ప్రతినిధి బొల్లె నారాయణ, ములుగు జిల్లా అధ్యక్షులు గార మహేష్, కోశాధికారి పానేం సురేష్,గౌరారపు రాంప్రసాద్,గార సాంబశివరావు, పినపాక మండల అధ్యక్షులు గగ్గూరి ఖాదర్ బాబు,బోట నాగేష్,సర్పంచులు, ఉపసర్పంచ్లు ,మహిళలు, వాడబలిజ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కంఠభూమిపై అక్రమ బెల్ట్ షాపు

**పంచాయతీ అధికారుల అవమానం!**
**పెరిక సింగారంలో అధికార దుర్వినియోగం**
**పట్టించుకోని రెవెన్యూ అధికారులు**



పాలేరు, జనవరి 13 (ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని పెరిక సింగారం గ్రామపంచాయతీలో అధికార దుర్వినియోగం జరుగుతున్నట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎదురుగా ఉన్న గ్రామ కంఠభూమిపై వాసంశెట్టి నాగేశ్వరరావు మరియు అతని కుమారులు ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపు కోసం అక్రమ నిర్మాణం చేపట్టారు. ఈ భూమి పూర్వకాలం నుంచి గ్రామ ప్రజల అవసరాలకు---పంచాయతీ కార్యాలు, వివిధ సమావేశాలకు---వాడుకలో ఉంది. ఇటువంటి ప్రభుత్వ స్థలాలను కాపాడటం రెవెన్యూ, పంచాయతీ అధికారుల ధర్మం కానీ, వారు పట్టించుకోకపోవడం గ్రామస్తులను కలవరపరుస్తోంది.2024లో నిర్మాణం ప్రారంభమైనప్పుడు స్థానికులు అడ్డుకుని, డిసెంబర్ 6న మండల పరిషత్, జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. పనులు తాత్కాలికంగా నిలిచాయి. 2025 ఏప్రిల్ 7న మళ్లీ ప్రారంభమైనప్పుడు ప్రజలు ఉన్నతాధికారులకు తెలిపారు. సంక్రాంతి పండుగకు షాపు ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు వేగవంతం కాగా, జనవరి 12న కలెక్టర్ కార్యాలయ ప్రజావాణిలో జిల్లా అధికారులకు మరోసారి ఫిర్యాదు చేశారు. రాజకీయ నాయకుల అండతో అక్రమ నిర్మాణం కొనసాగుతోందని గ్రామస్తులు అనుమానిస్తున్నారు.పట్టించుకోని అధికారులుప్రభుత్వ అధికారులు గ్రామ కంఠభూమిని అక్రమ నిర్మాణాల నుంచి కాపాడలేకపోతున్నారు. మండలం నుంచి జిల్లా స్థాయి వరకు ఫిర్యాదులు చేసినా, కొందరు అధికారులు దుర్వినియోగంతో పట్టించుకోకపోవడం సరైనది కాదని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు.ఆందోళనకు సిద్ధం గ్రామ ప్రజలుఅనుమతులు లేకుండా బెల్ట్ షాపు నిర్మాణం చేస్తున్న వాసంశెట్టి నాగేశ్వరరావు కుమారులపై రెవెన్యూ, పంచాయతీ అధికారులు, పోలీసులు తక్షణం జోక్యం చేసుకోకపోతే, పెరిక సింగారం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధమవుతున్నారు.పంచాయతీ కార్యదర్శి సుస్మిత వివరణఈ నిర్మాణానికి పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేవని కార్యదర్శి సుస్మిత తెలిపారు. "నేను అనేకసార్లు కృషి చేశాను. మండల, జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చాను. వాసంశెట్టి నాగేశ్వరరావుకు నోటీసులు జారీ చేశాము. నా స్థాయిలో అక్రమ కట్టడాన్ని నిలిపేందుకు యుద్ధమే చేశాను" అని చెప్పారు.

# జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో రోబోటిక్ మిషన్ ను ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జలగం ప్రసాద్ లు

**- హాజరైన పలువురు ప్రముఖులు**

ఖమ్మం జనవరి 13(ప్రజా కలం న్యూస్)



ఖమ్మం నగరంలోని మంగళవారం నెహ్రూ నగర్ లో ఉన్న జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మోకాళ్లు, తొంటి మార్పిడి రోబోటిక్ మిషన్ ను బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం మాజీ మంత్రి జలగం ప్రసాదరావు లు సంయుక్తంగా మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రథమంగా మోకాళ్ళు, తొంటి మార్పిడి సమయంలో రోగులకు నొప్పి తెలియకుండా సులువైన మార్గంలో సర్జరీ చేసేందుకు రోబోటిక్ మిషన్ ను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్(ఎంఎస్),డాక్టర్ రేణుక లకు అభినందనలు తెలిపారు. మోకాళ్ళు, తొంటి సమస్యతో బాధపడే రోగులు రోబోటిక్ సహాయంతో మార్పిడికి హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు కార్పొరేట్ వైద్యం కోసం వెళ్లేవారు. లిఇప్పుడు రోబోటిక్ సహాయంతో చేసే మోకాళ్లు, తొంటి మార్పిడి మన ఖమ్మంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డాక్టర్ గౌతమ్ తెలిపారు. దింతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద నగరాలకు వెళ్లే ప్రయాస లేకుండా, తక్కువ ఖర్చుతో కూడిన మోకాళ్ళు మార్పిడి సౌకర్యం అందుబాటులోకి తీసుకు రావడం సంతోషంగా ఉందన్నారు. లిరోబోటిక్ సహాయంతో మార్పిడి చేసుకున్న రోగులకు ఖచ్చితత్వం, తక్కువ నొప్పి, వేగంగా కోలుకోవడం, దీర్ఘకాలికంగా మన్నిక లభిస్తాయన్నారు. మోకాళ్ళ మార్పిడి తో బాధపడే రోగులు సద్వినియెగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో జాబిశెట్టి హాస్పిటల్ మేనేజ్మెంట్ పార నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్, భద్రాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి , గరికపాటి (ఆర్టీసీ) వెంకటేశ్వరరావు మరియు ప్రముఖ వైద్యులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# గులాబీ బాటలోనే కాంగ్రెస్

హైదరాబాద్ : రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీని మొత్తం హైజాక్ చేశాడు. సచివాలయం నుంచి మీడియా సంస్థలకు లీక్స్ ఇస్తున్నాడు. తన అనుకూల మీడియా సంస్థల్లో కథనాలను ప్రసారం చేయిస్తున్నాడు. మంత్రులను ఇబ్బంది పెడుతున్నాడు. వారిని వేధిస్తున్నాడు. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆ పోస్ట్ నుంచి పక్కన పెట్టడానికి రకరకాల స్టోరీలను టెలికాస్ట్ చేయించాడు. అదే మా కెసిఆర్ అయితే స్మిత సబర్వాల్ మీద ఔట్ లుక్ అనే మ్యాగజిన్ స్టోరీ పబ్లిష్ చేస్తే.. సర్కార్ సొమ్ముతో కోర్టులో కేసు వేయించాడు తెలుసా.. ఇదిగో ఇలా సాగుతోంది గులాబీ పార్టీ ప్రచారం.వాస్తవానికి స్మితా సబర్వాల్ మీద రాసిన స్టోరీ కి, తెలంగాణ ప్రజలకు ఏం సంబంధం? తెలంగాణ ప్రజలు చెల్లించిన పన్ను ను కోర్టు ఫీజుగా చెల్లించడానికి కెసిఆర్ ఎవరు? ముఖ్యమంత్రి అనంతమాత్రాన తనకి ఇష్టమైన అధికారులకు కోర్టు ఫీజులు చెల్లిస్తారా? ఇదే విషయంపై నాడు హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది కదా.. ఆ విషయం గులాబీ పార్టీ పెద్దలకు తెలియదా? ఈరోజు ఇన్ని సుద్దులు చెబుతున్న గులాబీ పార్టీ.. నాడు మంత్రిగా ఉన్న రాజయ్య విషయంలో, రాజేంద్ర విషయంలో చేసింది ఏంటి? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.రాజయ్య మంత్రిగా ఉన్నప్పుడు నమస్తే తెలంగాణలో అంబులెన్స్ లో కొనుగోలులో కుంభకోణం అంటూ స్టోరీ రాసింది. ఆ తర్వాత రాజయ్యను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసింది. దానికంటే ముందు రాజయ్య మీద గులాబీ పార్టీ అడ్డగోలు నెగిటివ్ ప్రచారం చేసింది. నాడు రాజయ్య తొలగింపు వెనక అంబులెన్సుల కుంభకోణం కాదని, అసలు విషయం వేరే ఉందని ఇప్పటికి గులాబీ నేతలే చెబుతుంటారు.గులాబీ పార్టీకి ఓనర్లమని చెప్పినందుకు ఈటల రాజేందర్ మీద గులాబీ పార్టీ కరపత్రం నమస్తే తెలంగాణ ఎంత వ్యతిరేక కథనాలను ప్రసారం చేసిందో అందరికీ తెలుసు. నాడు ముఖ్యమంత్రికి కొంతమంది లేఖలు రాశారని.. ఆ భూములు అధికారులతో సర్వేలు కూడా నిర్వహించారు. ఈటెల రాజేందర్ కబ్జాకోరు అంటూ ముద్రవేశారు. ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించారు. చివరికి ఆయన గులాబీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. భారతీయ జనతా పార్టీలో చేరి హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచారు.. వాస్తవానికి నచ్చని వ్యక్తులను బయటికి పంపించడంలో.. వారిపై అడ్డగోలుగా విమర్శలు చేయడంలో గులాబీ పార్టీ, ఆ పార్టీ అధినేత పీ హెచ్ డీ చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్సీ రాములు నాయక్ వ్యవహారంలో.. అంతకుముందు జరిగిన పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఇవన్నీ బోధపడతాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.కోమటిరెడ్డి వ్యవహారం అనేది చాలా చిన్న విషయమని.. దానిని భూతద్దంలో పెట్టి చూస్తున్న గులాబీ పార్టీ.. గతంలో తన అధినేత ఏం చేశాడో గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలు హితవు పలుకుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను తనకు అనుకూలంగా గులాబీ పార్టీ మార్చుకుంటుందని.. మాకు నీతులు చెప్పేటప్పుడు ముందు తన కింది నలుపు చూసుకోవాలని కాంగ్రెస్ నేతలు సూచిస్తున్నారు.

**సి.ఐ.డి.పి వ్యాధితో బాధపడుతున్న మహిళకు**

# లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ,జనవరి13:

లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు గ్రామానికి చెందిన వలదాసు వెంకటమ్మ సిఐడిపి వ్యాధితో గత తొమ్మిది నెలలుగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుసుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు ఆమె కుటుంబానికి చేయూతగా నిలిచారు. ఈ సందర్భంగా బాధితురాలి భర్త సోమయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ క్లబ్ అధ్యక్షులు చల్ల గుళ్ల నాగేశ్వర రావు కోశాధికారి భరత్ కుమార్ సభ్యులు సిద్ధారెడ్డి నరసింహాచారి సూర్యనారాయణ పాల్గొన్నారు.

# రూపాయి బలహీనత వెనుక వ్యూహం

భారత రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతోంది. ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఒక డాలర్‌తో పోలిస్తే రూ.90 మార్కును దాటింది. దీంతో దేశంలో ద్రవ్యోల్బణం భయాలు పెరిగాయి. సామాన్యుడిపై ఆర్థిక ఒత్తిడి పెరుగుతుంది. కానీ ఈ పతనం వెనుక ఆర్బీఐ ఒక గొప్ప వ్యూహాత్మక ప్రణాళిక దాగి ఉంది. అమెరికా భారీ టారిఫ్‌లను ఎదుర్కోవడానికి దేశీయ ఆర్థిక వృద్ధిని కాపాడటానికి మానిటరీ పాలసీని రూపాయిని ఆయుధంగా మార్చారు.రూపాయి 90కి చేరడం కేవలం పతనం కాదు, ఆర్థిక పోరాటంలో భాగమే. అమెరికా ట్రంప్ పరిపాలన భారత దిగుమతులపై 25?60% టారిఫ్‌లు విధించడంతో దేశీయ పరిశ్రమలు ఒత్తిడిలో పడ్డాయి. దీంతో ఆర్బీఐ రేట్ కట్‌లు, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచి రూపాయి విలువను కొంత బలహీనపరచడం ద్వారా ఎగుమతులకు పోటీశక్తి పెంచింది. దీంతో టెక్స్‌టైల్స్, ఫార్మా, ఐటీ రంగాలు ప్రయోజనం పొందాయి.అమెరికా భారత ఉత్పత్తులపై టారిఫ్‌లు పెంచడంతో దిగుమతుల ఖర్చు రూ.50 వేల కోట్లు పెరిగింది. రూపాయి 85 నుంచి 90కి చేరడంతో భారత ఎగుమతులు 8?10% పోటీశక్తి పొందాయి. ఎంఎస్‌ఎంఈలు, చిన్న పరిశ్రమలు అమెరికా మార్కెట్‌లో ధరల పోటీలో ముందుకు వచ్చాయి. ఆర్బీఐ ఫారిన్ ఎక్సే?చంజ్ రిజర్వులను 650 బిలియన్ డాలర్లకు చేర్చి మార్కెట్ స్థిరత్వం కాపాడిందిఆర్బీఐ రెపో రేట్‌ను 6.25%కి తగ్గించి రుణాల ఖర్చును తగ్గించింది. ద్రవ్యోల్బణం 4.5%లో ఉంచి ఆర్థిక వృద్ధిని 7%కి చేర్చారు. రూపాయి బలహీనత వల్ల ఇంపోర్టెడ్ ఇన్‌ఫ్లేషన్ పెరిగినా, దేశీయ ఉత్పత్తులపై ఆధారపడటం పెరిగింది. పీఎల్‌ఐ స్కీమ్‌లు, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలు ఈ వ్యూహానికి మద్దతుగా నిలిచాయి. రూపాయి వ్యూహం వల్ల భారత్ యూరోప్, ఆఫ్రికా మార్కెట్‌ల వైపు మళ్లింది. అమెరికా టారిఫ్‌ల ప్రభావం 40%కి తగ్గింది. పీఎల్‌ఐ స్కీమ్‌ల కింద మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 25% పెరిగాయి. 2026 చివరిలో రూపాయి 88?89 పరిధిలో స్థిరపడి జీడీపీ 7.5% వృద్ధి సాధిస్తుందని అంచనా.భారత్ పెట్రోల్, ఫోన్లు, యంత్రాలు వంటి చాలా వస్తువులను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇవి ఎగుమతుల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. డాలర్ ప్రపంచంలోనే పెద్ద కరెన్సీ. కాబట్టి అన్ని దిగుమతులకు డాలర్‌లోనే డీల్ ఉంటుంది. రూపాయి తగ్గితే, దిగుమతి ధర పెరుగుతుంది. దీన్ని 'ఇంపోర్టెడ్ ఇన్‌ఫ్లేషన్' అంటారు. దీని వల్ల ధరలు పెరిగి ఆర్థిక వ్యవస్థపై చెడు ప్రభావం పడుతుందిరూపాయి బలహీన పడితే ఎగుమతులు చేసే కంపెనీలకు ప్రయోజనం ఉంటుంది. ఒకవేళ బలపడితే దిగుమతులు చేసేవారికి ప్రయోజనం ఉంటుంది. ప్రస్తుతం రూపాయి భారీగా పడిపోతోంది కాబట్టి డాలర్ రెవెన్యూ పొందే కంపెనీలకు ప్రయోజనం ఉంటుంది. ముఖ్యంగా 5 పెద్ద కంపెనీలకు లాభం ఉంటుంది. వీటి వివరాలు ఇప్పుడు చూద్దాం.


ఐటీ కంపెనీలు రూపాయి తగ్గడం వల్ల మంచి లాభం పొందతాయి. ఎందుకంటే వాళ్ల ఆదాయం ఎక్కువగా డాలర్‌లోనే వస్తుంది. ఇన్ఫోసిస్‌కి అమెరికా నుంచి 22 బిలియన్ డాలర్ల ఆదాయం వస్తుంది. కంపెనీ మొత్తం ఆదాయంలో ఇదే 60 శాతం ఉంటుంది. అయితే క్లయింట్లకు కొంచెం డిస్కౌంట్ ఇవ్వాల్సి వస్తుంది. అయినా, మిగిలిన లాభం ఆపరేటింగ్ మార్జిన్‌లో కనిపిస్తుంది.2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయంలో 31 శాతం, సుమారు 2 బిలియన్ డాలర్లు జూ నుంచే వచ్చింది. అక్కడి మార్కెట్ ధరలు రెవెన్యూకి చాలా కీలకం. జెనరిక్ మెడిసిన్ లో ధరల ఒత్తిడి ఉంది. కానీ స్పెషాలిటీ డ్రగ్స్ (ప్రత్యేక మందులు) సెగ్మెంట్‌ను కంపెనీ పెంచుకుంటోంది. జూలో స్పెషాలిటీ మందులకు పెద్ద మార్కెట్. కాబట్టి రూపాయి తగ్గడం ఈ కంపెనీకి మంచిది.2025 ఆర్థిక సంవత్సరంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఆదాయంలో 23 శాతం అమెరికా నుంచే వచ్చింది. అమెరికా అదనపు టారిఫ్‌లు కంపెనీకి ఇబ్బంది కలిగించాయి. త్రైమాసిక ఫలితాల్లోనూ ఈ ప్రభావం కన్పించింది. అయితే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ఓకే అయితే టారిఫ్‌లు తగ్గి, ఏఒఖీకి మంచి రెవెన్యూ వస్తుంది. రూపాయి తగ్గడం వల్ల ఎగుమతుల ఖర్చు తగ్గుతుంది. అలాగే కంపెనీ మార్కెట్ పెరుగుతుంది.రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగుమతులు కూడా చేస్తుంది. పెట్రోకెమికల్స్, రిఫైనింగ్ వ్యాపారంలో అమెరికా, యూరప్‌కు వస్తువులు అమ్ముతుంది. రూపాయి తగ్గడం వల్ల డాలర్ ఆదాయం ఎక్కువ అవుతుంది. అయితే ఈ కంపెనీ దిగుమతులు కూడా ఎక్కువే ఉన్నాయి. ముఖ్యంగా క్రూడ్ ఆయిల్ ను ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది. పూర్తిగా లాభం కాకపోయినా, ఎగుమతుల ద్వారా కొంత ప్రయోజనం పొందుతుంది.స్టీల్, మెటల్స్ ఎగుమతులకు రూపాయి తగ్గడం వల్ల ప్రయోజనం ఉంటుంది. విదేశాలకు స్టీల్ అమ్మేటప్పుడు డాలర్‌లో ఎక్కువ రూపాయిలు వస్తాయి. టాటా స్టీల్ అమెరికా, యూరప్ మార్కెట్లలో బలంగా ఉంది. గ్లోబల్ స్టీల్ డిమాండ్ బాగుంటే కంపెనీ ఎక్కువ ప్రయోజనం పొందుతుంది.మొత్తంగా ఆర్బీ రూపాయిని ఆయుధంగా మార్చి అమెరికా టారిఫ్ యుద్ధంలో భారత్ విజయం సాధించింది. సామాన్యుడికి తాత్కాలిక ఒత్తిడి ఉన్నా, దీర్ఘకాలంలో ఆర్థిక స్థిరత్వం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

# వరంగల్ జిల్లాలకు మహర్దశ

వరంగల్ : ఓరుగల్లు అభివృద్ధిలో మామునూర్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ కీలక మైలురాయిగా మారనుంది. వరంగల్ వాసుల దశాబ్దాల కల నెరవేరుస్తూ.. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 295 కోట్లు విడుదల చేసింది. ఇది అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ రవాణా , పారిశ్రామిక రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయి. దీనితో పాటు కాజీపేట రైల్వే తయారీ కేంద్రం, మెగా టెక్స్‌టైల్ పార్క్ , 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓఆర్ఆర్ వంటి భారీ ప్రాజెక్టులకు కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఫిబ్రవరి లేదా మార్చిలో ప్రధాని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇవి ప్రారంభం కానున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం ఓరుగల్లు. ముఖ్యంగా వరంగల్ వాసుల దశాబ్దాల కల అయిన మామునూర్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ పనులు ఈ ఏడాది పట్టాలెక్కబోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన భూసేకరణ కోసం ఇప్పటికే నిధులను కేటాయించడమే కాకుండా.. పాత నిబంధనలను సడలించి పనులు మొదలుపెట్టేందుకు సిద్ధమైంది. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. మామునూర్ విమానాశ్రయం కోసం దాదాపు 253 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రభుత్వం రూ. 295 కోట్లను విడుదల చేసింది. గతంలో హైదరాబాద్ విమానాశ్రయ ఒప్పందం ప్రకారం 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్ట్ ఉండకూడదనే నిబంధన ఉండేది. అయితే ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ అడ్డంకులను తొలగించింది. ఈ విమానాశ్రయంతో పాటు నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు పనులు కూడా వేగవంతం కానున్నాయి. ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్, టెక్స్‌టైల్ పార్క్‌ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులు నగర రవాణా వ్యవస్థను అగ్రస్థానంలో నిలబెట్టనున్నాయి.కేవలం విమానాశ్రయమే కాకుండా, మరికొన్ని భారీ ప్రాజెక్టులు కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే తయారీ కేంద్రం పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయి. సుమారు రూ. 521 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మందికి ఉపాధి లభించనుంది. అలాగే.. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ కూడా పూర్తి స్థాయిలో కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం 'పీఎం మిత్ర' పథకం కింద అదనపు నిధులు కేటాయించడంతో వస్త్ర పరిశ్రమలో వరంగల్ గ్లోబల్ హబ్‌గా మారే అవకాశం ఉంది.వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనం పనులు చివరి దశకు చేరుకున్నాయి. సుమారు రూ. 1,800 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఈ ఆసుపత్రి ఉత్తర తెలంగాణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. వీటితో పాటు నగరంలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు కూడా మోక్షం లభించనుంది. మొదటి దశలో రూ. 500 కోట్లతో ఈ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రధాని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఫిబ్రవరి లేదా మార్చి నెలలో ఈ భారీ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నాయి.

# గులాబీ చిక్కుముళ్లు..

## కవిత తప్పేంత? కేటీఆర్ చేసిన ద్రోహం ఏంటి?



హైదరాబాద్ : రాజకీయాలలో ముఖ్యంగా కుటుంబాలు నడిపే పార్టీలలో అంతర్గతంగా కుమ్ములాటలు చోటు చేసుకోవడం మనదేశంలో కొత్తేమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీ లో సంజయ్ గాంధీ వ్యవహార శైలి ఈ దేశ ప్రజలకు సుపరిచితమే. తమిళనాడులో డీఎంకే, ఉత్తర్ ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు.. అంతిమంగా అధికారం కోసం, అలవిమాలిన సంపాదన కోసం జరిగే పోరాటాలు ప్రాంతీయ కుటుంబ పార్టీల అసలు బాగోతాన్ని బయటపెడతాయి. ఇప్పుడు ఈ జాబితాలోకి భారత రాష్ట్ర సమితి కూడా చేరింది. 2014లో అధికారంలోకి వచ్చిన భారత రాష్ట్ర సమితి.. తెలంగాణలో వ్యవస్థలను ఎంత నాశనం చేయాలో అంత చేసింది. ప్రత్యర్థి పార్టీల ఎమ్మెల్యేలను అడ్డగోలుగా కొనేసింది. ప్రతిపక్షం అనేది లేకుండా చూసుకుంది. కాళేశ్వరం నుంచి మొదలు పెడితే గొర్రెల పంపిణీ వరకు ఇలా ప్రతి పథకంలోనూ అవినీతి జరిగిందని, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వినిపించాయి. వాస్తవానికి ఇటువంటి కుంభకోణాలు పార్టీకి డ్యామేజ్ చేయడం ఒక ఎత్తు అయితే.. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు కలిగించే డ్యామేజ్ మరొక ఎత్తు. వాస్తవానికి గులాబీ పార్టీలో ఈ స్థాయిలో అంతర్గతంగా కుమ్ములాటలు జరుగుతాయని ఎవరూ ఊహించలేదు. సాక్షాత్తు కెసిఆర్ కుమార్తె వ్యతిరేక స్వరాన్ని వినిపిస్తారని.. తన తండ్రి పరిపాలనను ఉదాహరణలతో వివరిస్తూ విమర్శిస్తారని ఎవరూ అంచనా వేయలేదు. కాళేశ్వరం ప్రయోజనం నెరవేరలేదని, పాలమూరు రంగారెడ్డి పథకాన్ని పండబెట్టారని, సామాజిక తెలంగాణ సహకారం కాలేదని ఇలా ప్రతి విషయంలోనూ కవిత విమర్శలు చేసుకుంటూ పోయారు. కొన్ని సందర్భాలలో లెక్కలతో సహా వివరించారు. ఒక రకంగా ఈ పనిని కాంగ్రెస్ చేయాల్సి ఉండేది. ఒక రకంగా బలమైన స్వరాన్ని వినిపించే ప్రయత్నం చేశారు కవిత. కవిత చేస్తున్న ఆరోపణల్లో నిజం లేకపోలేదు. కానీ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పుడు ఆమె ఏం చేశారు అనేది ఇక్కడ అసలైన ప్రశ్న. భారత రాష్ట్ర సమితి ఏర్పాటును వ్యతిరేకించానని చెప్పిన ఆమె.. పార్టీ ప్రారంభత్సవానికి ఢిల్లీ ఎందుకు వెళ్లినట్టు? 10 సంవత్సరాల కాలంలో తెలంగాణలో విధ్వంసం జరిగిందని చెబుతున్న ఆమె.. గతంలో బంగారు తెలంగాణ సాకారం అయిందని ఎందుకు చెబుతున్నట్టు.. లిక్కర్ కేసులో అడ్డంగా ఇరుక్కుపోయారు కాబట్టి.. కేసుల నుంచి తప్పించుకోవాలంటే ఆమె కెసిఆర్ కు వ్యతిరేకంగా వ్యవహరించాలి కాబట్టి.. అలానే చేస్తున్నారని గులాబీ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి రాజకీయాల లక్ష్యాలకు అనుగుణంగా ఆమె నడుచుకుంటున్నారని గులాబీ నేతలు మండిపడుతున్నారు. వాస్తవానికి తన పార్టీలో ఉన్నప్పుడు ప్రాధాన్యం దక్కలేదని పదేపదే ఆరోపిస్తున్న కవిత.. ఒకసారి ఎంపీ ఎలా అయ్యారు? మరోసారి ఎమ్మెల్సీ ఎలా అయ్యారు? సింగరేణిలో అధ్యక్షురాలిగా ఎలా ఉన్నారు? ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయని గులాబి పార్టీ నేతలు అంటున్నారు. అధికారం దూరంగానే కెసిఆర్ కు వ్యతిరేకంగా మాట్లాడటం సమంజసం కాదని ఆమెకు గుర్తుచేస్తున్నారు. మరోవైపు జాగృతి నేతలు స్పందిస్తున్న తీరు వేరే విధంగా ఉంది. కేటీఆర్ కూడా ఆమెకు ద్రోహం చేశారని.. కనీసం ఒక పని కూడా చేసుకునే అవకాశం కల్పించలేదని.. ఆమె భర్త ఫోన్ కూడా టాప్ చేశారని.. అలాంటప్పుడు ఆమె పార్టీలో ఎలా ఉంటారంటూ జాగృతి నేతలు చెబుతున్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో హరీష్ రావు అడ్డగోలుగా దోపిడీకి పాల్పడ్డారని.. అందువల్లే కవిత ఆయన టార్గెట్ చేస్తూ ఆరోపణలు చేస్తున్నారని జాగృతి నేతలు చెబుతున్నారు.. కవిత రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేక ఆమెకు అడుగడుగునా అడ్డు పుల్లలు వేస్తున్నారని.. అందువల్లే కవిత ఈ స్థాయిలో స్పందిస్తున్నారని జాగృతి నేతలు అంటున్నారు. కవితకు, కెసిఆర్ కు మధ్యలో గ్యాప్ రావడానికి ప్రధాన కారణం హరీష్, సంతోష్ రావు అని జాగృతి నేతలు చెబుతున్నారు. అందువల్లే ఆమె ఆధారాలతో సహా విమర్శలు చేస్తున్నారని.. ఇందులో వ్యక్తిగత లక్ష్యాలు అంటూ ఏమీ లేవని జాగృతి నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ అంతపురంలో జరిగే కుమ్ములాటలు రాజ్యానికి అసలు మంచివి కావు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితిలో చోటు చేసుకుంటున్న పరిణామాలు కూడా ఆ పార్టీకి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ఇప్పటికే పార్లమెంటు ఎన్నికల్లో 0 ఫలితాలు వచ్చాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాలలో అధికార పార్టీకి సానుకూలమైన ఫలితాలు వచ్చాయి. స్థానిక ఎన్నికల్లో చెప్పుకోదగ్గ స్థానాలు కూడా గులాబీ పార్టీకి రాలేదు. అలాంటప్పుడు ఈ అంతర్గత కుమ్ములాటను ఏ స్థాయిలో కేసీఆర్ పరిష్కరిస్తారో చూడాల్సి ఉంది.

# కేంద్ర కేబినెట్, పార్టీలో మార్పులు?

న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్‌కు చెందిన సీనియర్ నేత, ప్రస్తుతం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న నితిన్ నబిన్ ఎన్నిక దాదాపు ఖరారైంది. మరో నెల రోజుల్లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. 45 ఏళ్ల నితిన్ నబిన్ బిజెపి చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా రికార్డు సృష్టించబోతున్నారు. 2020 నుంచి అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రధాని మోదీ, ఇతర అగ్రనేతలతో కూడిన పార్టీ జాతీయ కౌన్సిల్ త్వరలో ఈ నియామకానికి ఆమోదముద్ర వేయనుంది. నితిన్ నబిన్ సారథ్యంలో రాబోయే కొత్త టీమ్ పూర్తిగా సమ్మిళితం గా ఉండబోతోంది. ముఖ్యంగా బిజెపికి మార్గదర్శక సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ తో సమన్వయాన్ని పెంచేలా ఈ కమిటీ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత మూడు నాలుగు దశాబ్దాలుగా సంఘ్ పరివార్ కోసం అంకితభావంతో పనిచేసి, ఇప్పటివరకు పదవులు పొందని సీనియర్ నేతలకు ఈసారి కొత్త టీమ్‌లో లేదా ప్రభుత్వ సంస్థల్లో కీలక బాధ్యతలు దక్కనున్నాయి. మకర సంక్రాంతి తర్వాత, బడ్జెట్ సమావేశాలకు ముందే ఈ కీలక నియామకాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ సంస్థాగత మార్పులతో పాటు కేంద్ర మంత్రివర్గంలో కూడా భారీ మార్పులు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. 2024 జూన్‌లో మూడవసారి మోదీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఇప్పటివరకు క్యాబినెట్‌లో మార్పులు జరగలేదు. ఇప్పుడు పార్టీ బాధ్యతల నుంచి తప్పుకునే కొందరు సీనియర్లను మంత్రివర్గంలోకి తీసుకోవడం లేదా మంత్రులను పార్టీ బాధ్యతల్లోకి పంపడం వంటివి జరగవచ్చు. ముఖ్యంగా యువ నాయకత్వానికి, రెండో శ్రేణి నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు జాట్ వంటి సామాజిక వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించే దిశగా హైకమాండ్ ఆలోచిస్తోంది.

ముందున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం వంటి రాష్ట్రాల నుంచి కీలక నేతలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించనుంది. కేంద్ర ప్రభుత్వం, బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం సాధించడం నితిన్ నబిన్ ముందున్న ప్రధాన లక్ష్యం. ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాలకు ముందే ఈ మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని పార్టీ భావిస్తోంది. ఈ మార్పుల ద్వారా 2029 సార్వత్రిక ఎన్నికలకు బలమైన పునాది వేయాలని బిజెపి వ్యూహరచన చేస్తోంది.

# గులాబీ బాటలోనే కాంగ్రెస్

హైదరాబాద్ : రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీని మొత్తం హైజాక్ చేశాడు. సచివాలయం నుంచి మీడియా సంస్థలకు లీక్స్ ఇస్తున్నాడు. తన అనుకూల మీడియా సంస్థల్లో కథనాలను ప్రసారం చేయిస్తున్నాడు. మంత్రులను ఇబ్బంది పెడుతున్నాడు. వారిని వేధిస్తున్నాడు. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆ పోస్ట్ నుంచి పక్కన పెట్టడానికి రకరకాల స్టోరీలను టెలికాస్ట్ చేయించాడు. అదే మా కెసిఆర్ అయితే స్మిత సబర్వాల్ మీద ఔట్ లుక్ అనే మ్యాగజిన్ స్టోరీ పబ్లిష్ చేస్తే.. సర్కార్ సొమ్ముతో కోర్టులో కేసు వేయించాడు తెలుసా.. ఇదిగో ఇలా సాగుతోంది గులాబీ పార్టీ ప్రచారం. వాస్తవానికి స్మితా సబర్వాల్ మీద రాసిన స్టోరీ కి, తెలంగాణ ప్రజలకు ఏం సంబంధం? తెలంగాణ ప్రజలు చెల్లించిన పన్ను ను కోర్టు ఫీజుగా చెల్లించడానికి కెసిఆర్ ఎవరు? ముఖ్యమంత్రి అనంతమాత్రాన తనకి ఇష్టమైన అధికారులకు కోర్టు ఫీజులు చెల్లిస్తారా? ఇదే విషయంపై నాడు హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది కదా.. ఆ విషయం గులాబీ పార్టీ పెద్దలకు తెలియదా? ఈరోజు ఇన్ని సుద్దులు చెబుతున్న గులాబీ పార్టీ.. నాడు మంత్రిగా ఉన్న రాజయ్య విషయంలో, రాజేంద్ర విషయంలో చేసింది ఏంటి? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. రాజయ్య మంత్రిగా ఉన్నప్పుడు నమస్తే తెలంగాణలో అంబులెన్స్ లో కొనుగోలులో కుంభకోణం అంటూ స్టోరీ రాసింది. ఆ తర్వాత రాజయ్యను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసింది. దానికంటే ముందు రాజయ్య మీద గులాబీ పార్టీ అడ్డగోలు నెగిటివ్ ప్రచారం చేసింది. నాడు రాజయ్య తొలగింపు వెనక అంబులెన్సుల కుంభకోణం కాదని, అసలు విషయం వేరే ఉందని ఇప్పటికి గులాబీ నేతలే చెబుతుంటారు. గులాబీ పార్టీకి ఓనర్లమని చెప్పినందుకు ఈటల రాజేందర్ మీద గులాబీ పార్టీ కరపత్రం నమస్తే తెలంగాణ ఎంత వ్యతిరేక కథనాలను ప్రసారం చేసిందో అందరికీ తెలుసు. నాడు ముఖ్యమంత్రికి కొంతమంది లేఖలు రాశారని.. ఆ భూములు అధికారులతో సర్వేలు కూడా నిర్వహించారు. ఈటెల రాజేందర్ కబ్జాకోరు అంటూ ముద్రవేశారు. ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించారు. చివరికి ఆయన గులాబీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. భారతీయ జనతా పార్టీలో చేరి హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచారు.. వాస్తవానికి నచ్చని వ్యక్తులను బయటికి పంపించడంలో.. వారిపై అడ్డగోలుగా విమర్శలు చేయడంలో గులాబీ పార్టీ, ఆ పార్టీ అధినేత పీ హెచ్ డీ చేశారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్సీ రాములు నాయక్ వ్యవహారంలో.. అంతకుముందు జరిగిన పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తే ఇవన్నీ బోధపడతాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కోమటిరెడ్డి వ్యవహారం అనేది చాలా చిన్న విషయమని.. దానిని భూతద్దంలో పెట్టి చూస్తున్న గులాబీ పార్టీ.. గతంలో తన అధినేత ఏం చేశాడో గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలు హితవు పలుకుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను తనకు అనుకూలంగా గులాబీ పార్టీ మార్చుకుంటుందని.. మాకు నీతులు చెప్పేటప్పుడు ముందు తన కింది నలుపు చూసుకోవాలని కాంగ్రెస్ నేతలు సూచిస్తున్నారు.

**లీక్ వీరులెవ్వరు...** రాజకీయాలు అనేవి కేక్ వాక్ లాగా ఉండవు. ఏదో ఒక రోజు ముసలం పుడుతుంది. అది కాస్త ఉపద్రవం అవుతుంది. అనంతరం ఒక్కసారిగా పరిస్థితులను మార్చేస్తుంది. మనదేశంలో ఇటువంటి పరిణామాలు కేంద్రం నుంచి రాష్ట్రం వరకు అనేకం చోటుచేసుకున్నాయి. సరిగ్గా కొన్ని సంవత్సరాల క్రితం మహారాష్ట్రలో కూడా ఇలానే జరిగింది. ఫలితంగా షిండే ముఖ్యమంత్రి కూడా అయ్యారు. బలమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్న ఆయన.. ముసలం పుట్టించి ముఖ్యమంత్రి అయ్యారు. ఇప్పుడు తెలంగాణలో కూడా అటువంటి పరిస్థితి లేకపోయినప్పటికీ.. కొన్ని మీడియా సంస్థలు కథనాలను ప్రసారం చేస్తున్నాయి. స్టోరీలను సర్క్యులేట్ చేస్తున్నాయి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రస్తుతం బాధిత పక్షం లాగా ఉన్నారు. ఆయనపై ఓ చానల్ అడ్డగోలుగా కథనాన్ని ప్రసారం చేసింది. వాస్తవానికి ఇలాంటి కథనం హై లెవెల్ లీక్ లు లేకుండా బయటికి రాదు. అది అసాధ్యం కూడా.. ఎందుకంటే ఉన్నతాధికారుల బదిలీలు మొత్తం కూడా ప్రభుత్వ పెద్దల చేతుల్లో ఉంటాయి. ఎందుకంటే జిల్లాలలో తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా లెక్కలు వేసుకొని ప్రభుత్వ పెద్దలు నిర్ణయాలు తీసుకుంటారు. ఇటీవల బదిలీ అయిన ఆ జిల్లా కలెక్టర్ విషయంలో జరిగింది ఒకటైతే.. ఆ మీడియా ఛానల్ ప్రసారం చేసింది మరొకటి. ఈ వ్యవహారంలో మంత్రి వెంకట్ రెడ్డి తీవ్రంగా కలత చెందారు. తనకు ఇంత విషమిచ్చి చంపేయమని ఆవేదన వ్యక్తం చేశారు. కోమటిరెడ్డి ఆ స్థాయిలో వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో గులాబీ మీడియా సొంత కథనాలను రాయడం మొదలుపెట్టింది. రేవంత్ రెడ్డి పై తిరుగుబాటు మొదలైందని.. అది ఏ క్షణమైనా ఆయనను పదవి నుంచి దించేస్తుందని సొంత భాష్యం చెప్పడం మొదలుపెట్టింది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తిరుగుబాటు ఆ కోణంలోనిదేనని.. ఇప్పుడు ఆయన ప్రత్యర్థులకు ఆయుధంగా మారబోతున్నారని జోష్యం చెప్పింది. వాస్తవానికి రేవంత్ రెడ్డికి, వెంకటరెడ్డికి సాన్నిహిత్యం ఉంది. వారిద్దరు కూడా అన్నా.. అన్నా అని పిలుచుకుంటారు. ఇటీవల డిసిసి అధ్యక్షుడి విషయంలో కూడా కోమటిరెడ్డి మాటనే రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారు.. చివరికి రాజగోపాల్ రెడ్డి ఆ స్థాయిలో రేవంత్ రెడ్డి మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నప్పటికీ.. వెంకటరెడ్డి అండగా ఉన్నారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం కూడా చేశారు. ఇన్ని పరిణామాలు జరిగిన తర్వాత.. రేవంత్ రెడ్డి కావాలని వెంకటరెడ్డి పై ఎలా కక్ష కడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు.

# జనవరిలోనే మోడీకి కొత్త ఆఫీస్

న్యూఢిల్లీ : సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా నూతన పార్లమెంట్ భవనం నిర్మాణం పూర్తయి.. అందులోనే కార్యకలాపాలు జరుగుతున్నాయి. తాజాగా, ప్రధాని నరేంద్ర మోదీ కొత్త కార్యాలయం 'సేవా తీర్థ్' సిద్ధమైంది. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించిన ఈ అత్యాధునిక కార్యాలయం ఈ నెలలోనే అందుబాటులోకి రానుంది. ఇందులో ప్రధాని ఆఫీసు, క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయాలు ఉంటాయి. సౌత్, నార్త్ బ్లాక్‌లను పురాతన భారతీయ నాగరికతను తెలిపే మ్యూజియంగా మార్చనున్నారు. ఢిల్లీలోని రైసినా హిల్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొత్త కార్యాలయం దాదాపు సిద్ధమయ్యింది. భవనానికి తుది మెరుగులు దిద్దుతుండగా.. కొత్త ఆఫీసులోకి ప్రధాని మోదీ ఈ నెలలోనే అడుగుపెట్టనున్నారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా రైసినా హిల్‌లో ప్రధాన మంత్రి కార్యాలయం నిర్మాణం చేపట్టారు. దీనికి 'సేవా తీర్థ' అని నామకరణం చేశారు. ఇందులో మొత్తం మూడు భవనాలు ఉండగా.. ఒకటి ప్రధాని ఆఫీసు, రెండోది క్యాబినెట్ సెక్రటేరియట్, మూడోది జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఏర్పాటుచేస్తున్నారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో ఇప్పటికే పార్లమెంట్ భవనం, ఉప-రాష్ట్రపతి నిలయం అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రధాని కార్యాలయం దాదాపు పూర్తి కాగా.. ఎనిమిది మంత్రిత్వ శాఖల భవనాల్లో మూడు ఇప్పటికే అందుబాటులోకి వచ్చి కార్యకలాపాలు మొదలయ్యాయి. కాగా, గతంలో ప్రధాని ఆఫీసుకు ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ అనే పేరును సూచించారు. కానీ తర్వాత దానిని సేవా తీర్థ్ (సేవకు పవిత్ర స్థలం అని అర్థం) అని నామకరణం చేస్తారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కొత్త కార్యాలయానికి సమీపంలోనే ప్రధానమంత్రి నివాసం కూడా నిర్మిస్తున్నారు. అది సిద్ధమయ్యాక, ఆయన 7, లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని నివాసం నుంచి అక్కడికి మారతారు. సేవా తీర్థ్‌లో ప్రముఖులను కలిసేందుకు అత్యాధునిక గదులు ఉన్నాయి. ఈ గదులు సాంకేతికంగా అన్ని సౌకర్యాలతో ఉండటమే కాకుండా, భారత సంస్కృతి, సంప్రదాయాలను కూడా ప్రతిబింబిస్తాయి. క్యాబినెట్ సమావేశాల కోసం ప్రత్యేకంగా ఓ హాలును రూపొందించారు. ప్రధానమంత్రి కార్యాలయం ఇప్పుడు ఓపెన్ ఫ్లోర్ నమూనాలో ఉంది. ఇది వర్క్ కల్చర్‌లో మార్పులను తీసుకురావడానికేనని అధికారులు చెబుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్‌లోని రక్షణ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలతో కలిసి ఉంది. నార్త్ బ్లాక్‌లో హోమ్, ఆర్థిక మంత్రిత్వ శాఖలు ఉండేవి. వీటిని ప్రస్తుతం కర్తవ్య భవన్‌లోని మార్చారు. బ్రిటిష్ కాలం నాటి ఈ సౌత్, నార్త్ బ్లాక్‌లను 5 వేల ఏళ్ల నాటి పురాతన భారతీయ నాగరికతను తెలియజేసే మ్యూజియంగా మార్చుతున్నారు. దీనికి సంబంధించిన తొలి దశను వచ్చే ఏడాది ప్రథమార్థంలో ప్రారంభించనున్నారు.

# రూపాయి బలహీనత వెనుక వ్యూహం

భారత రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతోంది. ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఒక డాలర్‌తో పోలిస్తే రూ. 90 మార్కును దాటింది. దీంతో దేశంలో ద్రవ్యోల్బణం భయాలు పెరిగాయి. సామాన్యుడిపై ఆర్థిక ఒత్తిడి పెరుగుతుంది. కానీ ఈ పతనం వెనుక ఆర్బీఐ ఒక గొప్ప వ్యూహాత్మక ప్రణాళిక దాగి ఉంది. అమెరికా భారీ టారిఫ్‌లను ఎదుర్కోవడానికి దేశీయ ఆర్థిక వృద్ధిని కాపాడటానికి మానిటరీ పాలసీని రూపాయిని ఆయుధంగా మార్చారు. రూపాయి 90కి చేరడం కేవలం పతనం కాదు, ఆర్థిక పోరాటంలో భాగమే. అమెరికా ట్రంప్ పరిపాలన భారత దిగుమతులపై 25?60% టారిఫ్‌లు విధించడంతో దేశీయ పరిశ్రమలు ఒత్తిడిలో పడ్డాయి. దీంతో ఆర్బీఐ రేట్ కట్‌లు, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచి రూపాయి విలువను కొంత బలహీనపరచడం ద్వారా ఎగుమతులకు పోటీశక్తి పెంచింది. దీంతో టెక్స్‌టైల్స్, ఫార్మా, ఐటీ రంగాలు ప్రయోజనం పొందాయి. అమెరికా భారత ఉత్పత్తులపై టారిఫ్‌లు పెంచడంతో దిగుమతుల ఖర్చు రూ. 50 వేల కోట్లు పెరిగింది. రూపాయి 85 నుంచి 90కి చేరడంతో భారత ఎగుమతులు 8?10% పోటీశక్తి పొందాయి. ఎంఎస్ఎంఈలు, చిన్న పరిశ్రమలు అమెరికా మార్కెట్‌లో ధరల పోటీలో ముందుకు వచ్చాయి. ఆర్బీఐ ఫారిన్ ఎక్స్?చంజ్ రిజర్వులను 650 బిలియన్ డాలర్లకు చేర్చి మార్కెట్ స్థిరత్వం కాపాడిందిఆర్బీఐ రెపో రేట్‌ను 6.25%కి తగ్గించి రుణాల ఖర్చును తగ్గించింది. ద్రవ్యోల్బణం 4.5%లో ఉంచి ఆర్థిక వృద్ధిని 7%కి చేర్చారు. రూపాయి బలహీనత వల్ల ఇంపోర్టెడ్ ఇన్‌ఫ్లేషన్ పెరిగినా, దేశీయ ఉత్పత్తులపై ఆధారపడటం పెరిగింది. పీఎల్ఐ స్కీమ్‌లు, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలు ఈ వ్యూహానికి మద్దతుగా నిలిచాయి. రూపాయి వ్యూహం వల్ల భారత్ యూరోప్, ఆఫ్రికా మార్కెట్‌ల వైపు మళ్లింది. అమెరికా టారిఫ్‌ల ప్రభావం 40%కి తగ్గింది. పీఎల్ఐ స్కీమ్‌ల కింద మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 25% పెరిగాయి. 2026 చివరిలో రూపాయి 88?89 పరిధిలో స్థిరపడి జీడీపీ 7.5% వృద్ధి సాధిస్తుందని అంచనా. భారత్ పెట్రోల్, ఫోన్లు, యంత్రాలు వంటి చాలా వస్తువులను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇవి ఎగుమతుల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. డాలర్ ప్రపంచంలోనే పెద్ద కరెన్సీ. కాబట్టి అన్ని దిగుమతులకు డాలర్‌లోనే డీల్ ఉంటుంది. రూపాయి తగ్గితే, దిగుమతి ధర పెరుగుతుంది. దీన్ని 'ఇంపోర్టెడ్ ఇన్‌ఫ్లేషన్' అంటారు. దీని వల్ల ధరలు పెరిగి ఆర్థిక వ్యవస్థపై చెడు ప్రభావం పడుతుందిరూపాయి బలహీన పడితే ఎగుమతులు చేసే కంపెనీలకు ప్రయోజనం ఉంటుంది. ఒకవేళ బలపడితే దిగుమతులు చేసేవారికి ప్రయోజనం ఉంటుంది. ప్రస్తుతం రూపాయి భారీగా పడిపోతోంది కాబట్టి డాలర్ రెవెన్యూ పొందే కంపెనీలకు ప్రయోజనం ఉంటుంది. ముఖ్యంగా 5 పెద్ద కంపెనీలకు లాభం ఉంటుంది. వీటి వివరాలు ఇప్పుడు చూద్దాం.

ఐటీ కంపెనీలు రూపాయి తగ్గడం వల్ల మంచి లాభం పొందతాయి. ఎందుకంటే వాళ్ల ఆదాయం ఎక్కువగా డాలర్‌లోనే వస్తుంది. ఇన్ఫోసిస్‌కి అమెరికా నుంచి 22 బిలియన్ డాలర్ల ఆదాయం వస్తుంది. కంపెనీ మొత్తం ఆదాయంలో ఇదే 60 శాతం ఉంటుంది. అయితే క్లయింట్లకు కొంచెం డిస్కౌంట్ ఇవ్వాల్సి వస్తుంది. అయినా, మిగిలిన లాభం ఆపరేటింగ్ మార్జిన్‌లో కనిపిస్తుంది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయంలో 31 శాతం, సుమారు 2 బిలియన్ డాలర్లు జూ నుంచే వచ్చింది. అక్కడి మార్కెట్ ధరలు రెవెన్యూకి చాలా కీలకం. జెనరిక్ మెడిసిన్ లో ధరల ఒత్తిడి ఉంది. కానీ స్పెషాలిటీ డ్రగ్స్ (ప్రత్యేక మందులు) సెగ్మెంట్‌ను కంపెనీ పెంచుకుంటోంది. జూలో స్పెషాలిటీ మందులకు పెద్ద మార్కెట్. కాబట్టి రూపాయి తగ్గడం ఈ కంపెనీకి మంచిది. 2025 ఆర్థిక సంవత్సరంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఆదాయంలో 23 శాతం అమెరికా నుంచే వచ్చింది. అమెరికా అదనపు టారిఫ్‌లు కంపెనీకి ఇబ్బంది కలిగించాయి. త్రైమాసిక ఫలితాల్లోనూ ఈ ప్రభావం కన్పించింది. అయితే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ఓకే అయితే టారిఫ్‌లు తగ్గి, ఏఒఖీకి మంచి రెవెన్యూ వస్తుంది. రూపాయి తగ్గడం వల్ల ఎగుమతుల ఖర్చు తగ్గుతుంది. అలాగే కంపెనీ మార్కెట్ పెరుగుతుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగుమతులు కూడా చేస్తుంది. పెట్రోకెమికల్స్, రిఫైనింగ్ వ్యాపారంలో అమెరికా, యూరప్‌కు వస్తువులు అమ్ముతుంది. రూపాయి తగ్గడం వల్ల డాలర్ ఆదాయం ఎక్కువ అవుతుంది. అయితే ఈ కంపెనీ దిగుమతులు కూడా ఎక్కువే ఉన్నాయి. ముఖ్యంగా క్రూడ్ ఆయిల్ ను ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది. పూర్తిగా లాభం కాకపోయినా, ఎగుమతుల ద్వారా కొంత ప్రయోజనం పొందుతుంది. స్టీల్, మెటల్స్ ఎగుమతులకు రూపాయి తగ్గడం వల్ల ప్రయోజనం ఉంటుంది. విదేశాలకు స్టీల్ అమ్మేటప్పుడు డాలర్‌లో ఎక్కువ రూపాయిలు వస్తాయి. టాటా స్టీల్ అమెరికా, యూరప్ మార్కెట్లలో బలంగా ఉంది. గ్లోబల్ స్టీల్ డిమాండ్ బాగుంటే కంపెనీ ఎక్కువ ప్రయోజనం పొందుతుంది. మొత్తంగా ఆర్బీ రూపాయిని ఆయుధంగా మార్చి అమెరికా టారిఫ్ యుద్ధంలో భారత్ విజయం సాధించింది. సామాన్యుడికి తాత్కాలిక ఒత్తిడి ఉన్నా, దీర్ఘకాలంలో ఆర్థిక స్థిరత్వం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

# వరంగల్ జిల్లాలకు మహర్దశ

వరంగల్ : ఓరుగల్లు అభివృద్ధిలో మామునూర్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ కీలక మైలురాయిగా మారనుంది. వరంగల్ వాసుల దశాబ్దాల కల నెరవేరుస్తూ.. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 295 కోట్లు విడుదల చేసింది. ఇది అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ రవాణా , పారిశ్రామిక రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయి. దీనితో పాటు కాజీపేట రైల్వే తయారీ కేంద్రం, మెగా టెక్స్‌టైల్ పార్క్ , 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓఆర్ఆర్ వంటి భారీ ప్రాజెక్టులకు కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఫిబ్రవరి లేదా మార్చిలో ప్రధాని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇవి ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం ఓరుగల్లు. ముఖ్యంగా వరంగల్ వాసుల దశాబ్దాల కల అయిన మామునూర్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ పనులు ఈ ఏడాది పట్టాలెక్కబోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన భూసేకరణ కోసం ఇప్పటికే నిధులను కేటాయించడమే కాకుండా.. పాత నిబంధనలను సడలించి పనులు మొదలుపెట్టేందుకు సిద్ధమైంది. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. మామునూర్ విమానాశ్రయం కోసం దాదాపు 253 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రభుత్వం రూ. 295 కోట్లను విడుదల చేసింది. గతంలో హైదరాబాద్ విమానాశ్రయ ఒప్పందం ప్రకారం 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్ట్ ఉండకూడదనే నిబంధన ఉండేది. అయితే ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ అడ్డంకులను తొలగించింది. ఈ విమానాశ్రయంతో పాటు నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు పనులు కూడా వేగవంతం కానున్నాయి. ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్, టెక్స్‌టైల్ పార్క్‌ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులు నగర రవాణా వ్యవస్థను అగ్రస్థానంలో నిలబెట్టనున్నాయి. కేవలం విమానాశ్రయమే కాకుండా, మరికొన్ని భారీ ప్రాజెక్టులు కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే తయారీ కేంద్రం పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయి. సుమారు రూ. 521 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మందికి ఉపాధి లభించనుంది. అలాగే.. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ కూడా పూర్తి స్థాయిలో కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం 'పీఎం మిత్ర' పథకం కింద అదనపు నిధులు కేటాయించడంతో వస్త్ర పరిశ్రమలో వరంగల్ గ్లోబల్ హబ్‌గా మారే అవకాశం ఉంది. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనం పనులు చివరి దశకు చేరుకున్నాయి. సుమారు రూ. 1,800 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఈ ఆసుపత్రి ఉత్తర తెలంగాణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. వీటితో పాటు నగరంలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు కూడా మోక్షం లభించనుంది. మొదటి దశలో రూ. 500 కోట్లతో ఈ పనులు ప్రారంభం కానున్నాయి.




# కైట్స్ పంపిణీ చేసిన బీఆర్ఎస్ నేత రాహుల్ పటేల్

అమీర్ పేట్: జనవరి 13: ప్రజా కలం ప్రతినిధి

సంక్రాంతి పండుగ అంటే గాలిపటాల సందడి కనిపిస్తుందని కృష్ణా నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు రాహుల్ పటేల్ స్పష్టం చేశారు. పర్వదిన వేడుకల్లో భాగంగా స్థానిక పిల్లలకు గాలిపటాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సంక్రాంతి వేడుకల్లో గాలిపటాలు ఎగరవేయడం తరతరాలుగా వస్తుందని, ఆ వేడుకలను పంచుకునేందుకు పిల్లలకు గాలిపటాల పంపిణీ చేసినట్లు వెల్లడించారు. తన చిన్నతనంలో గాలిపటాలు ఎగురవేసి సరదాగా గడిపే వారిని గుర్తు చేశారు. కైట్స్ ఎగరవేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపిన ఆయన, పడిపోయే గాలిపటం కోసం పరిగెత్త వద్దని సూచించారు. విద్యుత్ తీగలపై పడిన గాలిపటాలను తీయద్దని హెచ్చరించారు.

ఇక చైనా మాంజ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించందని పిల్లలకు సూచించారు. సంక్రాంతి వేడుకలను సంతోషంగా ఆనందంగా కుటుంబ సమేతంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు తన అభిమానులకు బీఆర్ఎస్ శ్రేణులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వామి వివేకానంద జీవితం ఎందరికో ఆదర్శం

## మాజీ మంత్రి బిజెపి నాయకులు సి కృష్ణ యాదవ్




హైదరాబాద్,జనవరి13 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ అంబర్పేట్ నల్లకుంట డివిజన్ లో స్ఫూర్తి భవన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మాజీ మంత్రి, అంబర్పేట్ బిజెపి నాయకులు సి.కృష్ణ యాదవ్ ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ అమృతతో కలసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ వారు విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం ఎంతమంది యువకులకు, విద్యార్థులకు ఆదర్శమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్,యాదవ్,శిరీష, జోషి,మోహన్, సునీల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు తలనొప్పిగా సొంత మనుషులు

విజయవాడ : చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు సొంత సామాజికవర్గంలోనే శత్రువులు ఎక్కువయ్యారు. ప్రత్యర్థులు చేసే విమర్శలను పెద్దగా పట్టించుకోవాల్సిన పనిలేదు. కానీ సొంత సామాజికవర్గం నేతలే చంద్రబాబు ప్రతి నిర్ణయాన్ని తప్పపడుతుండటం ఆయనకు రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతుందనే చెప్పాలి. ఒకరకంగా చంద్రబాబు నాయుడుకు బయట శత్రువులతో కంటే ఇంట్లో శత్రువులతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఈసారి కనిపిస్తుంది. ప్రధానంగా ఈసారి మాత్రం కమ్మ సామాజికవర్గం నేతలు మాత్రమే ఆయనను రాజకీయంగా ఇరకాటంలోకి నెడుతున్నారని చెప్పాలి. అందులో ప్రధానంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఏబీ వెంకటేశ్వరరావు, ముప్పవరపు వెంకయ్య నాయుడులు ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు ఇబ్బందికరంగా మారాయి.వడ్డే శోభనాద్రీశ్వరరావు మాజీ టీడీపీ నేత. చంద్రబాబు మంత్రివర్గంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రాజకీయంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితేనేం రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. చంద్రబాబు వ్యతిరేక మీడియాతో పాటు సోషల్ మీడియాలో కూడా వడ్డే ఇంటర్వ్యూలతో చెలరేగిపోతున్నారు. చంద్రబాబు రాజధాని పేరిట రైతులను నిలువునా ముంచుతున్నారంటూ వడ్డే శోభనాద్రీశ్వరరావు పదే పదే వ్యాఖ్యానిస్తున్నారు. తొలిదఫా ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన రైతులు ఇబ్బందులను చూసైనా రెండో విడత భూ సమీకరణకు సహకరించవద్దంటూ రైతులకు వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపునిస్తున్నారు. పచ్చని పంటలు పండే భూములను సర్వనాశనం చేస్తున్నారని, కలల్లో చంద్రబాబు విహరిస్తున్నారని ఫైర్ అవుతున్నారు. మరో ఎయిర్ పోర్టు, మరో ఆరులేన్ల రహదారి అవసరమా? అని ప్రశ్నిస్తున్నారు.ఇక ఏబీ వెంకటేశ్వరరావు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్ గా పనిచేశారు. తర్వాత పదవీ విరమణ చేశారు. కానీ ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద పదవి వస్తుందని ఏబీ వెంకటేశ్వరరావు భావించారు. పోలీసు కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమించారు. దానిని తీసుకునేందుకు ఏబీ వెంకటేశ్వరరావు ఇష్టపడలేదు. పైగా రాష్ట్రంలో కొత్త పార్టీ పెడతానని చెబుతున్నారు. అలాగే యాభై వేల ఎకరాలు తొలి విడత సేకరించిన భూమిని ఎవరెవరికిచ్చారో లెక్కలు చెప్పాలంటూ ఏబీ వెంకటేశ్వరరావు మీడియా ద్వారా నిలదీస్తున్నారు. ఇది కూడా చంద్రబాబుకు ఇబ్బందికరమే. ఇక మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఇటీవల మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను తప్పుపట్టేలా మాట్లాడటం కూడా బాబు సర్కార్ ను ట్రబుల్ లోకి నెట్టింది.

విద్య, వైద్యం మాత్రం ఉచితంగా పేదలకు అందించాలని, మిగిలిన పథకాలను రద్దు చేయాలంటూ వెంకయ్య నాయుడు చేసిన వ్యాఖ్యలు జగన్ తో పాటు చంద్రబాబుకు కూడా తగిలినప్పటికీ ఎక్కువ డ్యామేజీ చంద్రబాబుకే నంటున్నారు. అలా ఈ ముగ్గురు చేస్తున్న వ్యాఖ్యలు చంద్రబాబుకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి.

# భారతి సిమెంట్స్ పై గురి

ఒంగోలు : ఏదైనా చెబితే హేతుబద్ధత ఉండాలి. అబద్ధం చెప్పినా నమ్మినట్టు ఉండాలి. కానీ ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి తరచూ ఫెయిల్ అవుతున్నారు. ఇటీవల మీడియా ముందుకు వచ్చి మళ్లీ అమరావతి పై లేనిపోని మాటలు మాట్లాడారు. ఇప్పుడిప్పుడే జగన్ విషయాన్నీ మరిచిపోతున్న అమరావతి రైతులను మళ్లీ కెలికారు. నది గర్భంలో అమరావతిని కడుతున్నారు అంటూ నిందలేశారు. అయితే రెండో విడత భూసేకరణకు దిగుతున్న ప్రభుత్వంపై అమరావతి రైతులు అసంతృప్తితో ఉన్నారు. జగన్ ఆ మాటలు అనేసరికి వారంతా తమ అసంతృప్తి తగ్గించుకున్నారు. తమ శాశ్వత శత్రువు జగన్మోహన్ రెడ్డి అని బలంగా నమ్మడం ప్రారంభించారు. డామిట్ కథ అడ్డం తిరిగింది అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి ఎంట్రీ ఇచ్చారు. జగన్ మాటలను వక్రీకరించారని సంజాయిషి ఇవ్వడం ప్రారంభించారు. అమరావతి తో వదల్లేదు జగన్. ఏపీ నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని కూడా వ్యాఖ్యానించారు. అందులో భారతి సిమెంట్స్ గురించి ప్రస్తావించారు ఇప్పుడు అందరూ ఆశ్చర్యపోతున్నారు.జగన్ అధికారంలో ఉన్నప్పుడు చాలా కంపెనీలు పెట్టుబడుల పేరుతో ఏపీలో ఆస్తులు ఆక్రమించుకుంటాయి. జగన్ అధికారంలో లేకపోతే వాటి దగ్గర పెట్టుబడులకు డబ్బులు ఉండవు. అయితే పారిపోయిన పరిశ్రమల జాబితాలో జగన్మోహన్ రెడ్డి భారతి సిమెంట్స్ ను చేర్చడం చాలామంది ఆశ్చర్యానికి కారణం అయింది. ప్రభుత్వం వేధిస్తున్నందున తమ సంస్థను కూడా తరలిస్తామని జగన్ చెబుతున్నారు. అయితే ప్రభుత్వం అక్రమంగా ఆయన కేటాయింపు చేసుకున్న భూముల లీజు విషయంలో నోటీసులు మాత్రమే ఇచ్చింది. దానిని వేధింపులుగా భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జగన్ అధికారంలో ఉన్నప్పుడే తన కుటుంబ సంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా వేల కోట్ల రూపాయల విలువైన గనులను కట్టబెట్టారు. భారతి సిమెంట్స్ కు కేటాయించిన లీజుల్లో నిబంధనలను ఉల్లంఘించారని తేలడంతో.. కూటమి ప్రభుత్వం ఆ లీజులను రద్దు చేసేందుకు సిద్ధపడింది. దానిని పరిశ్రమలను తరిమివేయడం అంటారా?అసలు భారతి సిమెంట్స్ ఏర్పాటు అక్రమమని ఆరోపణలు ఉన్నాయి.. భారతి సిమెంట్స్ అసలుపేరు అది కాదు. రఘురాం సిమెంట్స్. 2004లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత.. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఆ కంపెనీని కొనుగోలు చేశారు. రఘురాం సిమెంట్స్ కంపెనీకి సున్నపురాయి లీజులు ఉన్నాయి. భారతి సిమెంట్స్గా మారిన తర్వాత ఆ లీజులను ఆ కంపెనీ వాడుకుంది. ఇటువంటి పరిస్థితుల్లో గనుల విషయంలో కేంద్రం స్పష్టమైన పాలసీని తీసుకొచ్చింది. ఓ కంపెనీ పేరుతో లీజులు తీసుకొని.. మరో కంపెనీ టేక్ ఓవర్ చేస్తే లీజులు చెల్లవు అని స్పష్టం చేసింది. 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వం రఘురాం సిమెంట్స్కు ఇచ్చిన ప్రాథమిక అనుమతిని కూడా రద్దు చేసింది. 2019లో ఏపీలో అధికారం మారిన తర్వాత సీన్ చేంజ్ అయింది. కొన్ని రకాల న్యాయపరమైన అంశాలను తెరపైకి తెస్తూ లీజులను పునరుద్ధరించుకున్నారు.

# సమ్ థింగ్ స్పెషల్‌గా పవన్

కాకినాడ : పొత్తు కుదుర్చడంలో ఆయనదే కీరోల్. ఇంకో పది, పదిహేనేళ్లు కలిసే ఉంటామని చెప్తున్నది కూడా ఆయనే. ఎవరెన్ని కుట్రలు చేసినా కూటమి ఒకటిగానే ఉంటుందని.. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పదే పదే చెప్తున్నారు. కూటమి లాంగ్ లీవ్ అంటూ పవన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం ఇదే మొదటి సారి కాదు. అయినా ఈసారి పిఠాపురం వేదికగా పవన్ చేసిన వ్యాఖ్యలు అయితే సమ్‌థింగ్ స్పెషల్‌గా మారాయి. ఇంటా, బయటా అందరికీ ఓ సంకేతం పంపించేలా ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తోంది. నిజానికి కూటమి విషయంలో చంద్రబాబు కంటే ముందే పవన్ ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ వస్తున్నారు. తాము కలిసే ఉంటామని.. ఇంకో 15ఏళ్లు చంద్రబాబే సీఎంగా ఉండాలని చెప్తూ వస్తున్నారు. అయితే ఈ సారి పవన్ చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీ నేతలను ఉద్దేశించే అన్న చర్చ జరుగుతోంది. జనసేనలో కొందరు నేతలు.. టీడీపీ, బీజేపీ నేతలతో కలిసి ముందుకు సాగకపోవడంతో పాటు.. అలయన్స్‌కు భంగం కలిగించేలా బిహేవ్ చేస్తున్నారట. అక్కడక్కడ సమస్యలు ఉన్నాయని..వాటిని పెద్దగా చేసి చూపించే ప్రయత్నం జరుగుతోందనేది పవన్ దృష్టికి వచ్చిందట. దీంతో సమయం సందర్భంగా చూసి మరీ.. పిఠాపురం వేదికగా.. అటు రాజకీయ ప్రత్యర్థులకు.. ఇటు సొంత పార్టీ జనసేన నేతలకు పవన్ క్లియర్ కట్ ఇండికేషన్ ఇచ్చారని టాక్ నడుస్తోంది. చంద్రబాబుకు, తనకు మధ్య మంచి సయోధ్య ఉందని కూడా పవన్ స్పష్టం చేశారు. ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు, గ్యాప్‌లు లేవని చెప్పుకొచ్చారు పవన్. సేమ్‌టైమ్ పిఠాపురంలో కొందరు చేస్తున్న కుట్రలు ఫలించవంటూ.. తమ రాజకీయ ప్రత్యర్థులను గట్టిగానే టార్గెట్ చేశారు పవన్. గత ప్రభుత్వం కేవలం బూతులు తిట్టడం, అక్రమ కేసులు పెట్టడంపైనే దృష్టి పెట్టిందని, ఇప్పుడు పిఠాపురంలో మళ్లీ అదే పద్ధతులను అమలు చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. పులివెందులలో సొంత బాబాయిని చంపినా అది వార్త కాదు, కానీ పిఠాపురంలో చిన్న పిల్లల గొడవ పడితే దానికి కులమతాల రంగు పులిమి రచ్చ చేస్తారా అంటూ విమర్శించారు. పిఠాపురంలో అశాంతి సృష్టించాలని చూస్తే, ఇక్కడే కూర్చునే అరాచక శక్తులను ఏరివేస్తానంటూ గర్జించారు సేనాని. తనను మెత్తని మనిషిగా భావించి నెత్తికెక్కాలని చూడొద్దన్న పవన్.. గొడవ పెట్టుకోవాలంటే తాను కూడా సిద్ధమేనంటూ సవాల్ చేసి మరింత ఇంట్రెస్టింగ్ చర్చకు దారి తీశారు. కూటమిని వీక్ చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని, అలాంటి ప్రయత్నాలు చేసేవారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏపీలో టీడీపీ, బీజేపీ.. కూటమి ఏర్పాటులో జనసేన అధినేత పవన్ కీరోల్ ప్లే చేశారనేది ఓపెన్ సీక్రెట్. ఈ విషయంపై పవన్ కూడా పలుసార్లు క్లారిటీ ఇచ్చారు. అదే పవన్ కల్యాణ్ ఇప్పుడు కూటమి లాంగ్ లీవ్ అని పదేపదే చెప్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెక్స్ట్ డే నుంచే పవన్ ఈ స్లోగన్‌ను బలంగా వినిపిస్తున్నారు. చాలాకాలం పాటు కూటమి అధికారంలో కొనసాగాలని, అనుభవం ఉన్న చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నారు. లేటెస్ట్‌గా పిఠాపురంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో కూడా ఆయన ఇదే అంశాన్ని మరోసారి గుర్తు చేయడం ఆసక్తికరంగా మారింది.రాజకీయ ప్రత్యర్థులు అధికార పక్షాన్ని బలహీనపర్చాలని కోరుకోవడం, ప్రయత్నించడం కామనే. ఈ క్రమంలో గతంలోనే వైసీపీకి తేల్చి చెప్పారు పవన్. మీరెన్ని ప్రయత్నాలు, కుట్రలు చేసినా కూటమిని విడదీయలేదరని గతంలోనే పలుసార్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అయితే ఈ సారి పవన్ వార్నింగ్‌లు మాత్రం బయటి వాళ్లకంటే..సొంత పార్టీ నేతలకే ఎక్కువ తాకుతున్నాయట. కూటమిలో ఉన్న మూడు పార్టీల మధ్య పైస్థాయిలో సఖ్యత ఉన్నా, గ్రౌండ్ లెవెల్‌లో సమన్వయం లోపించిందన్న ప్రచారం ఉంది. అక్కడక్కడ లీడర్ల ఆధిపత్య పోరు, హవా చూపించాలన్న ప్రయత్నాలతో ఐక్యతకు ముప్పుగా మారొచ్చన్న ఆందోళన ఉంది. ఈ క్రమంలోనే కిందిస్థాయి కార్యకర్తలు, నేతలకు క్లియర్ కట్ ఇండికేషన్ పంపించేందుకే పవన్ ఇలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చారంటున్నారు.

**ఆ రెండు జిల్లాలు...** రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య విభేదాలున్నాయి. టీడీపీ అత్యధిక స్థానాల్లో గెలిచింది. జనసేన కేవలం 21 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. 175 నియోజకవర్గాల్లో 21 నియోజకవర్గాలంటే లెక్కలో పెద్ద అంకె కాదన్నది అందరికీ తెలుసు. కానీ పవన్ కల్యాణ్ మాత్రం ఆ ఇరవై ఒక్క నియోజకవర్గాలు మాత్రమే కాకుండా మిగిలిన నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య నెలకొన్న విభేదాలను గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే పవన్ కల్యాణ్ ఎప్పటిలాగానే ఆ రెండు జిల్లాలకే పరిమితమయి తన రాజకీయాలు చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తరచూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు అప్పుడప్పుడు గిరిజన ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు.కూటమి నేతల మధ్య విభేదాలను పరిష్కరించుకోవడానికి ఎన్నికల ముందు నుంచే అన్ని పార్టీలతో కలసి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఒకటి, జిల్లా స్థాయిలో మరొక సమన్వయ కమిటీలు ఏర్పడ్డాయి. కానీ రెండేళ్లవుతున్నప్పటికీ ఈ జిల్లా సమన్వయ కమిటీ కానీ, రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ కానీ కలసి కూర్చుని చర్చించలేదు. విభేదాలపై దృష్టి పెట్టలేదు. ఎన్నికలకు ఇంకా సమయం ఉందని పవన్ కల్యాణ్ అనుకుంటూ ఉండవచ్చు. కానీ అప్పటికి నేతల మధ్య గ్యాప్ పెరిగి పూడ్చలేనంతగా తయారవుతుందని, మొగ్గలోనే విభేదాలను తుంచేస్తే కూటమి పదికాలాల పాటు పదిలంగా ఉంటుందన్న సూచనలు వెలువడుతున్నాయి. గ్యాప్ పెరిగే కొద్దీ పార్టీని వీడే వారి సంఖ్య కూడా ఎక్కువవుతుందన్న విషయాన్ని గ్రహిస్తే మంచిది.

# ఉత్తరాంధ్రపై వైసీపీ గురి



విశాఖపట్టణం : ఉత్తరాంధ్రపై వైసీపీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన, అతిపెద్ద నగరంగా ఉన్న విశాఖ పార్లమెంట్ సీటుపై అయితే అంతకు మించి కాన్సన్‌ట్రేషన్ పెట్టింది. వైసీపీ ఆవిర్భావం నుంచి..అక్కడ పూర్తి స్థాయి పట్టు సాధించలేకపోవడం ఫ్యాన్ పార్టీని కలవరపెడుతోందట. రాష్ట్రంలో అన్ని చోట్లా జెండా రెపరెపలాడినా, సాగర నగరం విశాఖలో మాత్రం పాతుకుపోవడం కుదరట్లేదట. 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనంలో ట్రయాంగిల్ ఫైట్‌లో విశాఖ ఎంపీ సీటును వైసీపీ గెలిచినా సరే, అసెంబ్లీ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేకపోయింది.ఇటీవల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విశాఖలో స్టేట్ లెవల్ రికార్డు స్థాయి మెజార్టీలు సాధించగా, వైసీపీ అభ్యర్థులు కనీస పోటీని ఇవ్వలేక చేతులెత్తేశారు. పరిస్థితి ఇలానే కొనసాగితే ఫ్యూచర్‌లో ఇక కోలుకునే పరిస్థితి ఉండదని వైసీపీ పెద్దలు ఆలోచనలో పడ్డారట. అందుకే విశాఖపై వైసీపీ ఫుల్ ఫోకస్ పెట్టిందని టాక్.పార్టీకి సవాల్‌గా మారిన విశాఖ ఎంపీ స్థానంలో ఇంచార్జ్‌గా బలమైన నేతను బరిలోకి దింపాలని వైసీపీ పకడ్బందీగా పావులు కదుపుతోందట. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి విశాఖ ఎంపీ అభ్యర్థిగా..సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ పోటీ చేశారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలమైన నాయకురాలిగా ఉన్న ఆమెను పార్టీ బరిలో నిలిపితే గౌరవ ప్రదమైన ఓట్లను కూడా సాధించలేకపోయారు. కనీసం 30 శాతం ఓట్లను కూడా సాధించలేక చితికిలపడ్డారు.గత ఎన్నికల ఫలితాల తర్వాత బొత్స ఝాన్సీ సొంతూరు విజయనగరం జిల్లాకు మాత్రమే పరిమితమై, విశాఖ వైపు కన్నెత్తి చూడటం మానేశారు. గత కొన్నాళ్లుగా విశాఖకు చెందిన అంశాలపై రాజకీయంగా రచ్చ రచ్చ జరుగుతున్నా సరే ఆమె ఎక్కడా కనపడట్లేదు. పోనీ విజయనగరంలోనైనా సరే పార్టీ యాక్టివిటీలో ఆమె వాయిస్ ఎక్కడా వినిపించడం లేదు. అయితే బొత్స ఝాన్సీ ఇప్పుడు విశాఖ ఎంపీ స్థానంలో బాధ్యతలు చేపట్టడానికి సముఖంగా లేరని తెలుస్తోంది. పార్టీ అధిష్టానం కూడా ఇదే అంశాన్ని గ్రహించిందట. దీంతో విశాఖ పార్లమెంట్ పరిధిలో పార్టీని బలోపేతం చేసేలా బలమైన నాయకుడి కోసం టార్చ్ ఆన్ చేసి సెర్చ్ చేస్తోందని టాక్.స్టీల్ సిటీ విశాఖలో పార్టీకి ఉక్కు లాంటి నేత కోసం వైసీపీ పెద్దలు వెతుకులాట మొదలుపెట్టారట. ఎంత సెర్చ్ సరే సరైన ఆప్షన్ కనబడట్లేదంటున్నారు. దీంతో సరికొత్త ప్లాన్ దిశగా పార్టీ పెద్దలు అడుగులు వేస్తున్నట్లు రాజకీయవర్గాల్లో ప్రచారంలో ఉంది. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను రాబోయే ఎన్నికల్లో విశాఖ ఎంపీగా పోటీ చేయించే ప్లాన్ చేశారట. కానీ గుడివాడ అమర్‌నాథ్ ఎట్టి పరిస్థితుల్లో ఎంపీగా పోటీ చేయనని..తనకు స్టేట్ పాలిటిక్స్ అంటేనే ఇష్టమంటున్నారట. మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి క్యాబినెట్‌లో అడుగు పెట్టాలనేది ఆయన కల అంటున్నారు. దీంతో గతంలో విశాఖ పార్లమెంట్‌కు వైసీపీ నుంచి ఎన్నికైన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎంవీవీ సత్యనారాయణనే ప్రస్తుతానికి బెస్ట్ ఆప్షన్‌గా భావిస్తున్నారట.గత ఎన్నికల్లో విశాఖ ఈస్ట్ నుంచి అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయిన ఆయన్ను తిరిగి రీయాక్టివేట్ చేయడం ద్వారా క్యాడర్‌కు మంచి సంకేతాలు పంపాలన్నది వైసీపీ ప్లాన్ అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎంవీవీ కూడా ఎక్కడా యాక్టీవ్‌గా కనిపించడం లేదు. పొలిటికల్‌గా పూర్తిగా సైలెంట్ అయిపోయారు. తన వ్యాపార, వ్యవహారాలను మాత్రమే చక్కబెట్టుకుంటున్నారు. వైసీపీకి అంటీముట్టనట్లుగా ఉంటూ..పార్టీని గాలికి వదిలేశారు. అయినా ఆయనపై అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా పార్టీ అధినేత జగన్‌తో జరిగే ప్రతీ సమావేశానికి ఎంవీవీకి ఇప్పటికీ ఆహ్వానం పంపుతూనే ఉన్నారట.ఆయన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకున్నా..వైసీపీ పెద్దలు మాత్రం ఆయన్ను దూరం పెట్టినట్లు కనిపించడం లేదు. దీంతో ఇప్పుడు ఎంవీవీని యాక్టివేట్ చేస్తే విశాఖ ఎంపీ సీటుతో పాటుగా ఈ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లోని క్యాడర్‌కు ఊపు వస్తుందని పార్టీ అగ్రనేతలు భావిస్తున్నారట. కూటమి అధికారంలోకి రాగానే ఎంవీవీకి చెందిన హయగ్రీవ ప్రాజెక్ట్స్, సిరిపురంలోని ఎంవీవీ పీక్ వంటి భారీ నిర్మాణాలపై కన్నెర్ర చేసింది. దీంతో ఎంవీవీ పొలిటికల్‌గా అండర్ గ్రౌండ్‌లోకివెళ్లిపోయారు. ఇప్పుడు వైసీపీ పెద్దలు ఆయన్ను రియాక్టివేట్ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ఎంవీవీ గ్రీన్‌సిగ్నల్ ఇస్తారా..లేక కూటమి పవర్‌లో ఉందని మొహం చాటేస్తారా..అన్నది క్లారిటీ రావాలంటే మరికొన్నాళ్లు ఆగాల్సిందే.

# రాజ్యసభ సీటు రేసు చర్చ

విజయవాడ : కూటమిలో రాజ్యసభ సీటు రేసు చర్చకు దారితీస్తోంది. మరో నాలుగు నెలల్లో ఏపీలో నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ కానున్నాయి. ఆ నాలుగు సీట్ల కోసం అటు టీడీపీ, ఇటు జనసేన, మరోవైపు బీజేపీలో ఎవరి ఎక్స్‌పెక్టేషన్స్ వాళ్లకు ఉన్నాయ్. టీడీపీలో అయితే పైరవీల పర్వం నెక్స్ట్ లెవల్‌లో నడుస్తోందట. ఈ ఏడాది మే-జూన్ మధ్య జరిగే రాజ్యసభ సభ్యుల ఎన్నికలపై అప్పుడే లాబీయింగ్ జోరుందుకుందట. ఖాళీ అయ్యే నాలుగు సీట్లను టీడీపీ, కూటమి పార్టీలే గెలుచుకునే అవకాశం ఉంది.ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని పదవీ కాలం 2026 జూన్ 21తో పూర్తి కానుంది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఉపఎన్నికలో టీడీపీ తరఫున రాజ్యసభకు ఎన్నికైన సానా సతీష్ పదవీకాలం కూడా జూన్‌లోనే ముగుస్తుంది. వీళ్ల స్థానంలో నలుగురు నేతలు ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నిక కానున్నారు.అయితే మూడు పార్టీలు..నాలుగు సీట్లను ఎలా పంచుకుంటాయనేదే ఆసక్తికరంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సార్లు రాజ్యసభకు ఉప ఎన్నికలు జరిగాయి. తొలుత మూడు స్థానాలకు, ఆ తర్వాత ఒక స్థానానికి ఎన్నిక జరిగితే టీడీపీ, బీజేపీ చెరో రెండు సీట్లు తీసుకున్నాయి. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేనకు ఇప్పటివరకు రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశం దక్కలేదు. ఈ పరిస్థితుల్లో త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ ఎన్నికల్లో జనసేనకు ఓ సీటు కేటాయిస్తారని అంటున్నారు. జనసేనకు కేటాయించే రాజ్యసభ సీటులో లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి పేరు కూడా పరిశీలనలో ఉందని..తన అన్నయ్యను పెద్దలకు సభకు పంపితే ఎలా ఉంటుందనేదానిపై పార్టీ ముఖ్యనేతలతో పవన్ చర్చలు జరుపుతున్నట్లు ఇన్‌సైడ్ టాక్.నాలుగింట్లో ఒకటి జనసేనకు పోతే మిగిలేది మూడు సీట్లు. త్వరలో రిటైర్ అయ్యే నలుగురు రాజ్యసభ సభ్యుల్లో ఒకరైన రిలయన్స్ సంస్థలకు చెందిన పరిమళ్ నత్వానీని మళ్లీ రాజ్యసభకు పంపాలని బీజేపీ ఆలోచనగా చెబుతున్నారు. సేమ్‌టైమ్ బీజేపీ ఇంకో సీటును కూడా కోరే అవకాశం ఉందన్న గుసగుసలు మొదలయ్యాయి. అదే గనుక జరిగితే..బీజేపీకి రెండు సీట్లు ఇస్తే టీడీపీకి దక్కేది ఒక్కటే సీటు. ఆ సీటులో కూడా గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఉపఎన్నికలో టీడీపీ తరఫున ఎన్నికైన సానా సతీష్‌కే మళ్లీ రెన్యూవల్ చేస్తారని టాక్ వినిపిస్తోంది. దీంతో టీడీపీకి కొత్తగా ఒక్క రాజ్యసభ సీటు కూడా వచ్చే అవకాశం లేదన్న చర్చ జరుగుతోంది. టీడీపీలో చాలా మంది సీనియర్లు, గత ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన లీడర్లు రాజ్యసభ రేసులో వెయిటింగ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండిపోయిన గల్లా జయదేవ్, పొత్తుల్లో భాగంగా సీట్లు కోల్పోయిన దేవినేని ఉమా, పిఠాపురం వర్మ, జవహర్‌తో పాటు సీనియర్ నేత వర్ల రామయ్య, యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్‌రావు, టీడీ జనార్ధన్, కనకమేడల రవీంద్రకుమార్, రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి..రాజ్యసభ బెర్తును ఆశిస్తున్న వారిలో ఉన్నారు.పెద్దల సభకు వెళ్లాలని ఆశపడుతున్న నేతలంతా టీడీపీకి, చంద్రబాబుకు సన్నిహితులు. పార్టీకి ఏదో విధంగా ఉపయోగపడిన వారే.



## శివాజీ విగ్రహ ఏర్పాటుకు పదివేల విరాళం అందజేసిన కొట్టాల శ్రీనివాస్

గజ్వేల్:13 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామ యువకులు శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం గజ్వేల్ లో కొట్టాల శ్రీనివాస్ ను సంప్రదించిన యువకులు శివాజీ విగ్రహ ఏర్పాటుకు నేను సైతం అంటూ యువతకు అండగా నిలిచి పది వేల రూపాయలు విరాళం అందజేసిన కొట్టాల శ్రీనివాస్ కు గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు

## గృహ జ్యోతి జీరో బిల్ ప్రోజెడింగ్ పేపర్లు పంపిణీ చేసిన సర్పంచ్: కర్ణాకర్

గజ్వేల్ మండలం:13 జనవరి 2026

ప్రజా పాలనలో భాగంగా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో గృహ




జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు మంగళవారం గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కర్ణాకర్ చేతుల మీదిగా లబ్ధిదారులకు ప్రోజెడింగ్ పేపర్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి పథకాలన్నిటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని. అందులో భాగంగానే నేడు మన రిమ్మనుగూడా గ్రామంలో గృహ జ్యోతి జీరో బిల్ ప్రోజెడింగ్ పేపర్లుఇవ్వడం జరిగిందని, అదేవిధంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నాము అని మరియు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏసిపి ని సన్మానించిన రిమ్మనగూడ గ్రామ సర్పంచ్:మల్కగల్ల కరుణాకర్

గజ్వేల్:13 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రాంలో భాగంగా



గజ్వేల్ ఏసీపీ నరసింహులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం.మురళి,గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ లు మంగళవారం నాడు రిమ్మనగూడ గ్రామంలో రోడ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిమ్మనగూడ గ్రామ సర్పంచ్ మల్కగల్ల కరుణాకర్ గజ్వేల్ ఏసిపి నరసింహులును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిమ్మనగూడ గ్రామంలో రోడ్ సేఫ్టీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని, గ్రామ ప్రజలు,ముఖ్యంగా యువత రోడ్డు, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

## భక్తుల కోరిన కోరికలు తీర్చే ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప

ప్రజా కలం ప్రతినిధి సంగారెడ్డి జనవరి 13 శ్రీ అయ్యప్ప స్వామి వారి కృపతో అయ్యప్ప 15 సారీ మాలవేయడం జరిగింది ఎన్నో జన్మల అనుబంధం ఉంటేనే అయ్యప్ప మాల వేస్తారు, నేటికీ 101 ఒక రోజు స్వామి వారి కృపతో స్వామివారి



కఠినమైన దీక్షతో 101 ఒక్క రోజు పూర్తి చేసుకొని మూడుసార్లు పాదయాత్ర శబరిమల యాత్రకి విజయవంతం తిరిగి సంగారెడ్డికి చేరుకొని అరుణోదయ సన్నిధానం నిర్మించుకొని తిరిగి 22 మందితో మండల దీక్ష పూర్తి చేయించి మళ్లీ శబరిమల యాత్రను పూర్తి చేసుకొని వారి స్వగ్రామాలకు వెళ్లడం జరిగింది నాకు సహకరించిన అయ్యప్ప కమిటీ మెంబర్లకి, నవరత్న దేవాలయం పెద్దలకి, గురు స్వాములకి, నన్ను కన్న నా తల్లిదండ్రులకి, నా మొదటి గురువులకు ఇప్పటి గురువులు అందరికీ నాతో ఉన్న స్వాముల తల్లిదండ్రుల దీవెనలతో నేను ఈరోజు వంద ఒక రోజు పూర్తి చేసుకొని అరుణోదయ స్వాములందరికీ ధన్యవాదములు తెలిపారు



# సంక్రాంతి ముగ్గేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

## గాలిపటాల పంపిణీ, పిల్లలతో కలిసి సందడి



కంటోన్మెంట్: జనవరి 13: ప్రజా కలం ప్రతినిధి

సంక్రాంతి పర్వదినం అంటే సందడి. తెలుగు లోగిళ్లలో సంక్రాంతి వేడుకలు అంబరాన్ని తాకాయి. సంక్రాంతి సందర్భంగా ఇంట్లో పిండి వంటలు చేసి, ముంగిట్లో రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసం, గాలిపటాలు ఎగురవేసి కుటుంబ సమేతంగా సందడి చేయడం ఆనవాయితీగా వస్తుందని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ఒకటో వార్డులో టీఆర్ఎస్ నాయకుడు టింకు గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన గాలి పటాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సుమారు రెండువేల పైచిలుకు గాలిపటాలను పిల్లలకు పంపిణీ చేశారు. స్థానికంగా పుట్టి పెరిగి అంచలంచలుగా ఎదిగినప్పటికీ ఆయన పిల్లలతో కలిసి సందడి చేశారు. గాలిపటాలను ఎగరవేసి ఆనందాన్ని పంచుకున్నారు. గడిచిన 18 ఏళ్లుగా గాలిపటాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గుర్తు చేశారు. సంక్రాంతి సందర్భంగా మల్లారెడ్డి తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారు. సంక్రాంతి ముగ్గు వేసి మహిళలకు పోటీగా నిలిచి తన సత్తాను చాటారు. ఈ కార్యక్రమం లో టీఆర్ఎస్ నాయకులు స్థానికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# అండర్ రైల్వే బ్రిడ్జికి శంకుస్థాపన

## 6.60 కోట్ల నిధులతో పనులు

ఆల్వాల్: జనవరి 12: ప్రజాకలం ప్రతినిధి

అల్వాల్ మచ్చ బొల్లారంలో 6.60 కోట్ల రూపాయలతో అండర్ రైల్వే బ్రిడ్జికి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ శంకుస్థాపన చేశారు. మచ్చ బొల్లారం పరిధి జనప్రియ అపార్ట్మెంట్స్ వద్ద పనులను ఆయన ప్రారంభించారు. 6.6 కోట్ల రూపాయల తో ఆర్ యు బి నెంబర్ 739 విస్తరణ పనులకు చేపట్టారు. ఈ అండర్ రైలు వే బ్రిడ్జి తో స్థానిక ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీరిపోతాయని తెలిపారు. ఈ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ లు, బీజేపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, రైల్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పేరేడ్ గ్రౌండ్ లో ప్రారంభమైన కైట్స్, స్వీట్ ఫెస్టివల్

# మూడు రోజుల పాటు వేడుకలు

### తరలి వచ్చిన వివిధ దేశాల,రాష్ట్రాల అతిధులు

### వేడుకలను ప్రారంభించిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్

సికింద్రాబాద్, జనవరి 13: ప్రజా కలం ప్రతినిధి

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో అంతర్జాతీయ పతంగుల, మిఠాయిల పండుగ (ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్) ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. శతాబ్దాల చరిత్ర కలిగిన పతంగుల పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఎగురవేస్తున్న రంగురంగుల పతంగులు ఆకాశాన్ని కనువిందు చేస్తున్నాయని పేర్కొన్నారు. తన చిన్ననాటి పతంగుల జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ లోనే గాలిపటాల తయారీని ప్రోత్సహించడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా రాష్ట్ర ఆదాయం పెంచడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

పర్యాటక కేంద్రాల సందర్శనతో మానసిక ఉల్లాసం

బిజీ జీవనశైలిలో ప్రజలు కనీసం నెలకు రెండు రోజులైనా పర్యాటక ప్రదేశాలను సందర్శించాలని, దీనివల్ల మానసిక ఉల్లాసంతో పాటు స్థానిక కళాకారులు, వ్యాపారులకు ఆర్థిక మద్దతు లభిస్తుందని పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఫెస్టివల్ను ప్రజలు పెద్ద సంఖ్యలో సందర్శించి విజయవంతం చేయాలని కోరుతూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ రాష్ట్రాల మిఠాయిల స్టాళ్లను మంత్రులు సందర్శించి రుచులను ఆస్వాదించారు. వాటర్ వర్క్స్ ఆధ్వర్యంలో 10 స్టాల్స్ ఏర్పాటు చేసి ఫెస్టివల్కు వచ్చిన పర్యాటకులకు, వీక్షకులకు తాగునీటిని అందిస్తున్నట్లు వాటర్ వర్క్స్ జీఎం వినోద్ తెలిపారు. పర్యాటకు లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తాగునీటి సౌకర్యం కల్పించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎండీ క్రాంతి వల్లూరి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహ రెడ్డి, హెరిటేజ్ డైరెక్టర్ అర్జున్ రావు, కైట్ ఫెస్టివల్ కన్సల్టెంట్ పవన్ డి సోలంకి, క్లిక్ ప్రతినిధులు లింబీ బెంజిమన్, పరమానంద శర్మ, అభిజిత్ తదితరులు పాల్గొన్నారు.



## రాయవరంలో గ్రామంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతి లు అందజేసిన సర్పంచ్: రమేష్ గౌడ్

గజ్వేల్ నియోజకవర్గం:13 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలుగు వారి అతిపెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని గజ్వేల్ నియోజకవర్గం రాయవరం గ్రామ పాఠశాల ఆవరణలో సర్పంచ్ రమేష్ గౌడ్




ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో కేవలం పాఠశాల విద్యార్థినులే కాకుండా,గ్రామ మహిళలు కూడా అత్యంత ఉత్సాహంతో పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం అద్భుతమైన ముగ్గులు వేసిన మొదటి ముగ్గురికి మొదటి బహుమతి భీనమైన అనూష,ద్వితీయ బహుమతి రాగం లాస్య తృతీయ బహుమతి చిర్ల హారిక బహుమతులు అందజేసిన సర్పంచ్ రమేష్ గౌడ్. అనంతరం వారు మాట్లాడుతూ "పల్లె సంస్కృతికీ, ఆడపడుచుల సృజనాత్మకతకు సంక్రాంతి ముగ్గులు ప్రతీకలు. ప్రైమరీ స్కూల్ గ్రామంలోని విద్యార్థులలో మరియు మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి,మన ఆచారాలను కాపాడుకోవడానికి ఇలాంటి పోటీలు ఎంతో అవసరం. మహిళలు మరియు విద్యార్థినులు పోటీపడి వేసిన రంగవల్లులు రాయవరం గ్రామానికి కొత్త కళను తెచ్చాయి" అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సర్కిల్ కార్యాలయం కోసం ముద్దం నర్సింహా యాదవ్ వినతి

కంటోన్మెంట్ : జనవరి 13: ప్రజాకలం ప్రతినిధి

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ లో జీ ఎచ్ ఎమ్ సీ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయలని జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ కు విజ్ఞప్తి చేశారు.




గ్రేటర్ లో డివిజన్ పునర్విభజనలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన సర్కిల్ కార్యాలయాన్ని బోయినపల్లి వార్డ్ ఆఫీసులో ఏర్పాటు చేయాలని కోరారు. దీనితో జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారాని తెలిపారు. ప్రజా అవసరాల అదృష్ట అందరికి అందుబాటులో బోయినపల్లి ఉందని ఆయన వివరించారు. అంతేకాకుండా భవిష్యత్తులో బోయినపల్లి మరింత అభివృద్ధి చెందితే ప్రజలకు సేవలు అందించేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో అసెంబ్లీ స్థానాలు పెరిగితే ఈ సర్కిల్ కార్యాలయం ద్వారా అనేక సేవలు అందించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

కంటోన్మెంట్: జనవరి 13: ప్రజాకలం ప్రతినిధి

బోల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని రిసాలా బజార్ ఎక్స్ రోడ్ వద్ద గల కమ్యూనిటీ హాల్లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి బోల్లారం ఎస్హెచ్ఓ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని ఆయన సూచించారు. అతి వేగం ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని కోరారు. ?అనంతరం, అక్కడకు చేరుకున్న స్థానికులతో సురక్షిత డ్రైవింగ్ పై ప్రమాణం చేయించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ?మల్కాజిగిరి డిసిపి ఆదేశాల మేరకు రోడ్ భద్రత పై పౌరుల్లో అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయికృష్ణ, తిరుమలగిరి ట్రాఫిక్ ఏఎస్ఐ రెడ్యా నాయక్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ దేవేందర్ నగర్ బస్తీలో గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు గ్రీటింగ్స్ 125 డివిజన్ గాజులరామారం డివిజన్ ప్రెసిడెంట్ ఎండి లాయక్ అందజేశారు.




సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే అందుకు సీఎం రేవంత్ రెడ్డి పథకాలు రూపంలో అమలు చేస్తున్నారు. మొదట పథకం గృహజ్యోతి, అక్కాచెల్లెళ్లకు అమ్మలకు ఉచితంగా బస్సు అమలు చేయడం జరిగిం దన్నారు. విద్యుత్ శాఖమంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన గ్రీటింగ్స్ ను గృహజ్యోతి లబ్ధిదారులకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు గోవింద్, షేక్ అఫ్జల్, ముక్తార్ అహ్మద్, ఆజం, అబ్దుల్ కలాం, అబ్దుల్లా చౌదరి పాల్గొన్నారు.

## చైనా మంజా అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

వలిగొండ జనవరి 13 ప్రజాకలం:నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వలిగొండ ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో వాసం నారాయణ కిరాణా దుకాణంలో ఎలాంటి చెల్లుబాటు అయ్యే లైసెన్స్, అనుమతులు లేకుండా ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజ దారం అమ్ముతున్నారని,పక్క సమాచారం ఉండటంతో, ఎస్ఐ యుగంధర్ తమ, పోలీస్ సిబ్బందితో కలిసి, కిరాణా షాపులో సోదాలు చేసి,ప్రమాదకరమైన చైనా మాంజాను స్వాధీనం చేసుకొని కిరాణా షాపు యజమానిపై సెక్షన్లు 223,125 దీబీ, పర్యావరణ (పరిరక్షణ) చట్టంలో సెక్షన్లు 5ఆ15 కింద క్రైమ్ నెంబర్ 11/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ గౌడ్ తెలిపారు.

## కాంజీపూర్ సర్పంచ్ కర్ర చందర్ నాయక్ సన్మానించిన ఎంపీ సురేష్ శెట్కార్

ప్రజా కలం ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 13. నారాయణఖేడ్ మండలం కంజీపూర్ గ్రామ నూతన సర్పంచ్ కర్ర చందర్ నూ జైరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ కుమార్ మంగళవారం నాడు సన్మానం చేశారు. సురేష్ శెట్కార్ కుమార్ తండ్రి శివరావ్ సెట్కార్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా నూతనంగా ఎన్నికైన కర్ర చందర్ నాయక్ ను ఎంపీ సురేష్ అక్క సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, యాదయ్య, శ్రీను, ఎవన్ తదితరులు ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నారు



## కుత్బుల్లాపూర్ మెడికల్ షాప్స్ పై DCA అధికారుల రైడ్స్ (డ్రగ్ కంట్రోల్ అధారిటి )

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో మెడికల్ షాప్స్ పై ఐజాూ అధికారుల (డ్రగ్ కంట్రోల్ అధారిటి ) దాడులు నిర్వహించారు. బుధవారం దుర్గా మెడికల్ అండ్ జనరల్ స్టోర్ మెడికల్ షాప్ యజమాని



మల్లికార్జున్ అరెస్ట్ చేశారు. బ్రాండెడ్ లేబల్స్ తో మూర్చ వ్యాధి నివారణ టాబ్లెట్స్ అమ్ముతున్న దుర్గా మెడికల్ అండ్ జనరల్ స్టోర్ చర్యలు తీసుకున్నారు. బ్రాండెడ్ కంపిని పేరుతో నకిలీ మందుల దందాకు తెరలేపారు. కుత్బుల్లాపూర్ ఫెక్ లెవిపిల్ 500టాబ్లెట్స్ ని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు సీజ్ చేశారు. క్యూ ఆర్ కోడ్, ప్యాకింగ్ తేడాల్లో పట్టుబడ్డ బాగోతం బయటపడింది. బ్రాండెడ్ లేబల్స్ స్టిక్కర్స్ అంటించించి రేట్స్ ఒకే విధంగా ఉండటంతో జనం మోసపోతున్నారు. నకిలీ మందులను వాడకూడదని అధికారులు సూచించారు. తయారు చేస్తున్న, విక్రయిస్తున్న వారిపై నిరంతరం దాడులు చేయనున్నట్లు వారు తెలిపారు.

## సంక్రాంతి సందర్భంగా జివిఆర్ కరాటే అకాడమీలో పతంగుల పంపిణీ

### చైనా మాంజాకు బదులు స్వదేశీ మాంజాను వాడండి




హైద్రాబాద్ జనవరి 13(ప్రజాకలం న్యూస్)

సంక్రాంతి పండుగ సందర్భంగా నారాయణగూడలోని జివిఆర్ కరాటే అకాడమీలో విద్యార్థులకు మంగళవారం పతంగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మడపాటి విశ్రాంత ప్రిన్సిపల్ విజితరెడ్డి, డాక్టర్ వినుత్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులకు పతంగులను పంపిణీ చేసి, సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను వివరించారు. సంక్రాంతి అంటే భోగి మంటలు,రంగురంగుల ముగ్గులు,గొబ్బెమ్మలు,గాల్లోకి ఎగిరే పతంగులని తెలిపారు. ఉత్తరాయణ కాలంలో సూర్య కిరణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని,పతంగులు ఎగరేయడం ద్వారా శారీరకంగా,మానసికంగా ఉత్సాహం పెరుగుతుందని అన్నారు.చైనీస్ మాంజాకు బదులుగా స్వదేశీగా తయారైన సాధారణ మాంజాను ఉపయోగించాలని, దీని వల్ల మనతో పాటు పక్షులు, జంతువులు కూడా సురక్షితంగా ఉంటాయని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్ రెడ్డి, బ్లాక్ బెల్ట్‌లు అమృతరెడ్డి,ఘన సంతోషిణి,సుధాకర్,శాన్వి, మహిమ ద్వైత,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి క్రీడలు ప్రారంభించిన సర్పంచ్ మచ్చల కృష్ణ

గజ్వేల్ నియోజకవర్గం **జనవరి 13 (ప్రజాకలం ప్రతినిధి) :** గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం బైలం పూర్ గ్రామంలో సంక్రాతి పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాతి ఆటల పోటీలు నిర్వహించారు.అందులో భాగంగా మంగళవారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక గ్రామ సర్పంచ్ మచ్చల కృష్ణ హాజరై క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఒత్తిడి ని దూరం చేస్తాయని అన్నారు.క్రీడాలవల్ల యువత కు ఫిట్నెస్ పెరుగుతుంది అన్నారు. ప్రతి రోజు గ్రామాల్లో ఉన్నా యువత ఖచ్చితంగా కొంత సమయం కేటాయించి ఆటలు ఆడాలని సూచించారు ఈ సంక్రాతి పండుగ సందర్భంగా వాలీబాల్, క్రికెట్, చెస్ మరియు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నాము. ఈ పోటీలలో బైలంపూర్ గ్రామ యువత అందరు పాల్గొని విజవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.



## సంక్రాంతి వేళ 'చైనా మాంజా'పై ఉక్కుపాదం:

### జీడిమెట్లలో మాంజా సీజ్, నలుగురిపై కేసు నమోదు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సంక్రాంతి పండుగ వేళ పతంగుల సందడి మొదలైన వేళ, ప్రాణాంతకమైన 'చైనా మాంజా'పై పోలీసులు నిఘా ముమ్మరం



చేశారు. ప్రభుత్వ నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పటికీ, గుట్టుచప్పుడు కాకుండా వీటిని విక్రయిస్తున్న వారిపై సైబరాబాద్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈతనిఖీల్లో భాగంగా జనవరి 8 నుంచి 12 వరకు నిర్వహించిన దాడుల్లో సుమారు 15 వేల రూపాయల విలువైన 15 మాంజా బాబిన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత దారాన్ని విక్రయిస్తున్నట్లు గుర్తించి నలుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

ఎందుకీ నిషేధం -- సిఐ మల్లేష్ వివరణ:

చైనా మాంజా (నైలాన్ లేదా సింథటిక్ దారం) ప్రాణ సంకటంగా మారిందని సిఐ మల్లేష్ హెచ్చరించారు. "సాధారణ పత్తి ధారంతో పోలిస్తే, ఈ నైలాన్ దారానికి గాజు ముక్కలు, లోహపు పొడిని పూతగా పూస్తారు. ఇది అత్యంత పదునుగా ఉండి మనుషుల గొంతులు కోయడమే కాకుండా, పక్షులు, జంతువుల మరణానికి కారణమవుతోంది. పర్యావరణానికి ఇది తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు.

తల్లిదండ్రులకు పోలీసుల విజ్ఞప్తి:

పండుగ పూట విషాదాలు చోటు చేసుకోకుండా ఉండాలంటే తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు కోరారు. పిల్లలకు ప్రమాదకరమైన సింథటిక్ దారాలకు బదులు, సంప్రదాయ నూలు ధారాలనే కొనివ్వాలని సూచించారు.

మీ పరిసరాల్లో ఎవరైనా నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 సమాచారం అందించాలని సీఐ కోరారు.



## గాడి పల్లి భాస్కర్ ఆధ్వర్యంలో 2వ వార్డులో ఘనంగా ముగ్గుల పోటీలు



గజ్వేల్:13 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాత 13 వ వార్డ్ ఇప్పటి రెండవ వార్డ్ ఎయిర్టెల్ టవర్ వీధిలో మంగళవారం బీజేపీ సీనియర్ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో రెండవ వార్డులో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించారు. హిందూ సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలు రంగురంగుల ముగ్గులతో వార్డును కళాత్మకంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ తెలుగు వారి పెద్ద పండుగైన సంక్రాంతి సంస్కృతిని కాపాడుకోవడంలో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. ఇలాంటి పోటీలు మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నుండి పోటీ చేయడం జరుగుతుందని,మున్సిపల్ లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు అనంతరం. ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన ప్రథమ,ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్,మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు దేవదాస్, సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షుడు అనూప్,బీజేపీనాయకులు,కార్యకర్తలు వార్డు ప్రజలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

### - జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాధవి

వలిగొండ జనవరి 13 ప్రజాకలం:ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని,జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాధవి అన్నారు.మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామాలలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు,గుర్రం లక్ష్మారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మామిడి తోట,ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని, దీనికి గాను ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సాహకాలు ఇస్తుందని తెలిపారు.అదే విధంగా డ్రిప్ నిర్వహణ,పర్టిగేషన్ ద్వారా ఎరువులను అందించే ప్రక్రియను,సుబ్బారావు రైతులకు క్షేత్రస్థాయిలో వివరించారు.మామిడిలో పూత పిందె దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, నిర్వహించాల్సిన చీడపీడల యాజమాన్యం పద్ధతులను శాస్త్రవేత్త హరికాంత్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కవిత,స్రవంతి,డిస్టిక్ మేనేజర్ స్వర్ణలత,ఏరియా మేనేజర్ శ్యామ్,డిసిఓ పాషా,సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు




## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కరుణ అందరిపై ఉండాలి - గోలి సంతోష్

### శ్రీ వెంకటేశ్వర స్వామి మాలధారణ స్వాములకు, మాతలకు ఆతిథ్యం



గజ్వేల్:13 జనవరి 2026 (ప్రజా కలం ప్రతినిధి)


గజ్వేల్ లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ మమత దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మాల ధారణ స్వాములకు,మరియు మాతలకు ఆతిథ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ కలియుగ వైకుంఠ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణ కటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, వ్యాపారంలో రాణిస్తూ దైవ కార్యక్రమాలలో సేవా కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న గోలి సంతోష్ ను అభినందించి,ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు. అనంతరం గోలి సంతోష్ మాట్లాడుతూ,మానవసేవే మాధవ సేవ అని నా వంతు సమాజానికి సేవ చేస్తూ దైవ కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని అందులో భాగంగా, ధనుర్మాసం ముగింపు సందర్భంగా,శ్రీ వెంకటేశ్వర మాల ధారణ స్వాములకు మాటలకు చిరు ఆతిథ్యం అందజేయడం జరిగిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## పేదలకు పౌరసరుకులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం:కొలన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి డబుల్ రూమ్ ప్రాంతంలో శ్రీహరి ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర జాతీయ పౌర సరఫరాల పతాకం దుకాణాన్ని (3307012) నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఆహార భద్రత కార్డు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల బ్రహ్మాచారి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, మైసిగారి శ్రీనివాస్, రాంచందర్ నాయక్, మల్లికార్జున్, ఆది రెడ్డి, రహీమ్ భాయ్, శేఖర్, శ్రీను, డబుల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.



# ఇబ్బంది లేకుండా రైతులకు యూరియా పంపిణీ

## జిల్లా వ్యవసాయ అధికారి జే.బాపు రావు

మల్హర్ రావు, డిసెంబర్ 13 ప్రజాకలం ప్రతినిధి...

మండలంలోని కొయ్యూరు, వల్లెంకుంట గ్రామాలలోని మన గ్రోమోర్ సెంటర్, హాక ఫార్మర్ సర్వీస్ సెంటర్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపురావు సందర్శించారు. విక్రయ కేంద్రాలలో యూరియా నిలువలను, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం అన్ని మండలాల వ్యవసాయ ప్రాథమిక కేంద్రాలు, హాక, ఆగ్రోస్ కేంద్రాలలో సరిపడ యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. అదేవిధంగా విక్రయ కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఈపాస్ మిషన్ ద్వారా రైతు యొక్క ఆధార్ నెంబర్ నమోదు చేసి మాత్రమే యూరియా విక్రయించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన, ఎరువులను బ్లాక్ మార్కెట్లకు తరలించి అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు.

# జిల్లా కబడ్డీ టోర్నమెంట్ కు టిషర్టుల పంపిణీ...

మల్హార్ మహాముత్తారం జనవరి 13 ప్రజాకలం ప్రతినిధి...

మహముత్తరాం మండలం మాల ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొన్న మల్హార్ మండల కబడ్డీ పవర్ లయన్స్ టీమ్ కీ శే వేల్పుల పోచయ్య జ్ఞాపకార్ధం వారి కుమారులు యువజన కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్, రాజేందర్ డ్రెస్సులు పంపిణి చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో టీమ్ కెప్టెన్ తోట రాధాకృష్ణ, నీరటి విష్ణు, గుంటి కుమార్ తోటి క్రీడాకారులు పాల్గొన్నారు



# ఈనెల 17 నుండి 31 వరకు సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణ...

ఎల్లారెడ్డి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 17 నుండి 31 వరకు గ్రామ, మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తాహెరా బేగం తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయిలో 17 నుండి 22వ తేదీ వరకు, మండల స్థాయిలో 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా పోటీల్లో మండలంలోని 31 గ్రామ పంచాయతీల పరిధిలోని 5 నుండి మొదలుకొని 65 సంవత్సరాల వయసు వరకు అందరూ అర్హులని ఆమె తెలిపారు. పూర్తి వివరాల కోసం ఆనంద్ పిడి జెడ్పిహెచ్ఎస్ గండిమాసానిపేట్ 70750 79693, లాల్ సింగ్ పిడి గవర్నమెంట్ హై స్కూల్ ఎల్లారెడ్డి 9581552434 నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

# మాచాపూర్ లో కబడ్డీ పోటీలు ప్రారంభం

ఎల్లారెడ్డి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి : సంక్రాంతి పండుగ సందర్భంగా ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ యూత్ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం డిఎస్పి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అన్నారు. యువత చెడు వ్యసనాలు, మాదక ద్రవ్యాల, నేరాల వైపు కాకుండా అభివృద్ధి పదం వైపు దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ పోటీల్లో మొత్తం 24 కబడ్డీ జట్టు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతిగా 15, 555 రూపాయలు రెండో బహుమతిగా 8,888 రూపాయలు అందజేయను న్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, ఎస్సై లు మహేష్, సుబ్రహ్మణ్య చారి, స్థానిక మాజీ సర్పంచ్ నారా గౌడ్, నాయకులు నరసింహారెడ్డి, మండల మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి యాసిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ ముగ్గుల పోటీకి విశేష స్పందన

## - భారీగా పాల్గొన్న మహిళలు, యువతులు

## - విజేతలకు బహుమతులు అందించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్







ఎల్లారెడ్డి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని బస్ డిపో ప్రాంగణంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి మహిళలు, యువతుల నుండి విశేష స్పందన లభించింది. ఈ ముగ్గుల పోటీల్లో వారు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. అందమైన రంగవల్లులు వేయడంతో పాటు సమాజానికి అవసరమైన పలు రకాల సందేశాలను కూడా ముగ్గులలో పొందుపరిచారు.

ఒకరిని మించి మరొకరు పోటీపడి మరి ముగ్గులను వేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ.... తక్కువ సమయంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు మంచి స్పందన లభించిందని, వచ్చే సంవత్సరం భారీ స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల పట్ల బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కృతజ్ఞతా భావంతోనే ఉంటుందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో కూడా మహిళలకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినట్లు ఆయన గుర్తు చేశారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.

మొదటి, రెండవ, మూడవ విజేతలకు పట్టుచీరలు అందజేయడం తో పాటు మిగతా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, మాజీ కౌన్సిలర్లు భూమి గారి రాము, సాయిలు, నాయకులు శ్రవణ్ కుమార్, పృధ్వీరాజ్, సురేందర్, అరవింద్ గౌడ్, యువ నేత బబ్లు, దయాకర్, నియోజకవర్గం లోని ఆయా మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మనోహర్ రెడ్డి, తానాజీ రావు, ముధం సాయిలు, కపిల్ రెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం బరువు కాదు..

# బాధ్యత అని గుర్తించండి

## - వాహనదారులందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణించాలి

## - అరైవ్, అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు



ఎల్లారెడ్డి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి : రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న అరైవ్.. అలైవ్... అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో డిఎస్పి శ్రీనివాసరావు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు అరైవ్.. అలైవ్... కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. హెల్మెట్ ధరించడం అనేది బరువు కాదని బాధ్యతని గుర్తించాలన్నారు. ఇది కేవలం చట్టం మాత్రమే కాదని, ప్రాణాన్ని కాపాడే ఆయుధం కూడా అని అన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఆయన సూచించారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 90 శాతానికి పైగా కేవలం హెల్మెట్ ధరించకపోవడం వల్లే వాహనదారులు మృత్యువాత పడుతున్నారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన గంటలోపు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తే వారు బ్రతికే అవకాశం ఉంటుందని దీనినే గోల్డెన్ అవర్ అంటారని ఆయన తెలిపారు. వాహనదారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన సూచించారు. ఎవరు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని ఆయన తెలిపారు. తమ వాహనాలకు సంబంధించిన అన్ని పేపర్లను తమ వద్ద జాగ్రత్తగా ఉంచుకొని తనిఖీ చేస్తున్న పోలీసులకు చూపించి సహకరించాల న్నారు. అనంతరం ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన కార్యక్రమం ఈనెల 24వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.

ఈ సందర్భంగా 2012లో మాచాపూర్‌కు చెందిన అక్బర్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించిన సంఘటనను గుర్తు చేశారు. ఆ సంఘటనపై ఆయన కుమారుడు అఫ్రోజ్ భావోద్వేగంగా స్పందిస్తూ... మా కుటుంబంలో జరిగిన దుర్ఘటన మరెవరింట్లో జరగకూడదు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలి అని గ్రామ ప్రజలను వేడుకున్నారు. మాచాపూర్ గ్రామంలో విలేజ్ ట్రాఫిక్ సేఫ్టీ కమిటీ అనే గ్రామ స్థాయి ట్రాఫిక్ భద్రత కమిటీ ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కమిటీ నిర్వహణ కోసం ప్రత్యేకంగా గ్రామస్థాయి వాట్సాప్ గ్రూప్ కూడా ఏర్పాటు చేశామని వెల్లడిం చారు. ఈ కమిటీలో గ్రామ సర్పంచ్ చైర్పర్సన్‌గా, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, యువకులు / NCC ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ యజమానులు సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ కమిటీని స్థానిక పోలీస్ అధికారుల మార్గదర్శకత్వంలో నిర్వహిస్తూ, గ్రామ స్థాయిలో నిరంతర రోడ్డు భద్రత అవగా హన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మహేష్, సుబ్రహ్మణ్య చారి, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# చైత్యభూమిని సందర్శించిన తెలంగాణ క్రైస్తవ మహిళలు



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 13:

మంగళవారం సాయంత్రం ముంబైలోని ఐతిహాసిక చైత్యభూమిని తెలంగాణకు చెందిన క్రైస్తవ మహిళలు సందర్శించారు. వీరు ముఖ్యంగా జిల్లా నిజామాబాద్ ఆర్మూర్ మండలంలోని గోవింద్ పేట్, జానకంపేట్ గ్రామాలకు చెందిన వాస్తవ్యులు. ముంబై మహానగరం అంటేనే చైత్యభూమి, రాజగృహ, మాత రమాయి గారి సమాధిఐన "సమతా భూమి", అంబేద్కర్ నిర్మించిన సిద్ధార్థ్ కాలేజీ హాస్టల్స్, షాహు మహారాజ్ గారి నివాసం "పన్నాల హౌసు, సంత్ గాడ్గేబాబా ఆశ్రమాలు లాంటి చారిత్రత్మాక ప్రదేశాలతో నిండి ఉన్న విషయం బహుజన లోకానికి తెల్సిందే. సర్వ సాధారణంగా వీటిని సందర్శించిన వారికి చాలా స్ఫూర్తి కల్గుతుంది. ఐతే ప్రత్యేకంగా నిజామాబాద్ జిల్లా నుంచి వచ్చిన మహిళలకు "లాఫింగ్ బుద్ధ" టాయ్స్, అంబేద్కర్ మెటల్ స్టేచ్యు, బాబాసాహెబ్ కీ చైన్స్, జైభీం పెన్నులు తదితరుల సామాగ్రి మమత మాల గారు చైత్యభూమి సాక్షిగా వారికి భేటీ రూపంలో ప్రధానం చేశారు. ఈ పర్యటనలో దార్ల మరియా, రిక్క లక్ష్మి, మూగ శుభ, తలారి సలోమి, టి. క్రిస్టినా, ఎంజలిన తదితరులు ఉన్నారు.



# సమావేశమైన ఏఎంసీ పాలకవర్గం

ఎల్లారెడ్డి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం పాలకవర్గ సమావేశం నిర్వహించినట్లు చైర్పర్సన్ మా రెడ్డి రజిత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎల్లారెడ్డి పరిధిలోని రైతు బజారు నిర్మాణానికి కృషి చేయాలని, ఏఎంసి పరిధిలోని మూడు మండలాల్లో ఉన్న గోదాములకు మరమ్మతులు చేపట్టాలని, స్థానిక మార్కెట్ యార్డులో సిసి రోడ్డు నిర్మించాలని తీర్మానించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు శంకరయ్య, గంగారెడ్డి, అజీమ్, నాగేశ్వర్, శ్రీనివాస్, హరి నారాయణ, ఫుల్ సింగ్, గోపాల్, లక్ష్మణ్ లక్ష్మీనారాయణ, నగేష్, కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 16న వెంకటాపూర్లో శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ...

ఎల్లారెడ్డి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఈనెల 16న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, లింగేశ్వర గుట్ట ఆశ్రమం మల్లారం బాలయోగి కృష్ణ మహారాజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## పట్టణంలో విద్యుత్ శాఖ అధికారుల

# ప్రజా బాట

ఎల్లారెడ్డి జనవరి 13 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలో మంగళవారం విద్యుత్ శాఖ ఏఈ వెంకటస్వామి ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...




విద్యుత్ వినియోగదారు లకు ఎలాంటి సమస్యలు తలెత్తినా అంతరాయం లేకుండా అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్నారు. వినియోగదారులకు ఏమైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. వెంటనే విద్యుత్ సిబ్బంది అక్కడికి చేరుకుని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ జగదీష్, శశికాంత్ రెడ్డి ఫోర్ మెన్ గంగాధర్, విట్టల్ రావు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ సాక్షిగా యశోబుద్ధ క్యాలెండర్ ఆవిష్కరణ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 13:

దేశ బహుజన ప్రత్యామ్నాయ సంస్కృతిలో భాగంగా యశోబుద్ధ క్యాలెండర్ -2026 తయారు చేసిన యశోబుద్ధ ఫౌండేషన్ - తెలంగాణ



వారికి మోర్తాడ్ యువకులు అభివాదాం తెలిపారు. మంగళవారం ఉదయం జిల్లా నిజామాబాద్ మోర్తాడ్ మండలం కేంద్రం లోని చాకలి ఐలమ్మ విగ్రహం సాక్షిగా అట్టి కాలమానిక అలిండియా అంబేద్కర్ యువజన సంఘం బృందం, కోమిరె శ్రీధర్ చేతులమిదుగ విడుదల చేశారు. క్యాలెండర్ లో బహుజన మహనీయుల జయంతి వర్ధంతి చారిత్రాత్మక ఘటనల వివారాలు పొందుపర్చి సమస్త బహుజన వర్గానికి మంచి సైద్ధాంతిక ఆయుధం. దీనిని ప్రతి కార్యకర్త సద్వినియోగం చేసుకునే శతప్రయత్నం చేస్తామని అంబేద్కరైట్ యువ నాయకులు కోమిరే శ్రీధర్ గారు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు హామీ ఇచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో న్యావనంది బాబు, మోత్కు గంగాధర్, శంకర్ ముధిరాజ్, అంగరి రోహిత్ , బద్ది ప్రణయ్ కుమార్, దంతే సంజయ్ , మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

